# సంపాదకీయం

## సౌత్ ను కూడగడుతున్న రేవంత్...

దేశవ్యాప్తంగా రాజకీయ పరిస్థితుల్లో మార్పులు వస్తున్నాయి. అంతర్జాతీయంగా భారత పరపతి పెరుగుతున్నప్పటికీ.. స్వదేశంలోనే వివక్ష రాజ్యమేలుతోంది. 'సొమ్మొకడిది సోకకడిది' అన్నట్లు.. దక్షిణాది రాష్ట్రాల నుండి అధికంగా లాభాలు పొందుతున్న కేంద్ర ప్రభుత్వం.. కేటాయింపుల్లో మాత్రం ఈ రాష్ట్రాలకు మొండి చేయి చూపిస్తోంది. అంతేకాదు, దేశం అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ఎంతో త్యాగం చేసిన దక్షిణ భారతదేశంలో ఇప్పుడు జనాభా క్షీణిస్తోంది. ఇది, రాజకీయ ప్రాతినిధ్యంలోనూ దక్షిణాదికి నష్టం తెచ్చేలా ఉంది. జనాభా ఆధారంగా పార్లమెంటరీ సీట్ల పునర్విభజన గురించి కూడా రేవంత్ ఆందోళన వ్యక్తం చేశారు. కుటుంబ నియంత్రణ విధానాలు, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలు ఇప్పుడు ప్రతికూల స్థితిలో ఉన్నాయి. అలాంటిది, జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టి దక్షిణాదిని శిక్షించడానికి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నది రేవంత్ వ్యాఖ్యల్లో తెలుస్తోంది.తెలంగాణ లాంటి ఆర్థికంగా బలంగా ఉన్న రాష్ట్రాలకు.. ముఖ్యంగా, దక్షిణాది రాష్ట్రాలకు.. బిజెపి పాలనలో లేని రాష్ట్రాలకు.. కేంద్ర బిజెపి ప్రభుత్వం మద్దతు ఇవ్వడం లేదని రేవంత్ రెడ్డి అడుగుతున్న పశ్న. తెలంగాణ వి1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థను సాధించడం కారణంగా.. మొత్తం దేశానికి ప్రయోజనం చేకూరుతుందనే వాదన మధ్య.. ఈ ప్రయత్నంలో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం సహకరించకపోవడం కుట్రలో భాగంగానే చూడాల్సి వస్తుంది. ఇలా, కేంద్ర విధానాలకు సంబంధించి దక్షిణాదిలో పెరుగుతున్న ఆందోళనలపై ఇటీవల కాలంలో దక్షిణాది రాష్ట్రాలు చర్చిస్తూనే ఉన్నాయి. ఇప్పుడు, రేవంత్ వ్యాఖ్యల తర్వాత.. దక్షిణాది రాష్ట్రాల రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవడానికి.. వాటి మధ్య ఎక్కువ స్వయంప్రతిపత్తి, సహకారం ఉండాలనే పిలుపు వస్తోంది.నిజానికి, జనాభా ప్రకారం పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగితే.. దక్షిణాది రాష్ట్రాల్లో లోక్సభ స్థానాలు తగ్గుతాయి. దీని వల్ల, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో గెలిచే సీట్లతోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి దక్షిణాది రాష్ట్రాలపై ఆధారపడాల్సిన అవసరమే పార్టీలకు ఉండదు. అందుకే, జనాభా లెక్కల ప్రకారం కాకుండా.. ప్రతి రాష్ట్రానికీ 50% సీట్లు పెంచాలని సీఎం రేవంత్ డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్, డైరెక్ట్‌గా ప్రధాని మోడీతోనే డిస్కస్ చేసినట్లు తెలుస్తోంది. నిజానికి, జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేయాలని కేంద్రం ఆలోచిస్తున్నట్లు ఎప్పటి నుండో నివేదికలు వెలువడుతున్నాయి దక్షిణాది రాష్ట్రాల్లో నియోజవర్గాలు తగ్గుతాయనే ఆందోళన పెరిగింది. నియోజకవర్గాల పునర్విభజన కారణంగా, దక్షిణాదితో పోలిస్తే ఎక్కువ లోక్సభ స్థానాలు, ఎక్కువ జనాభా ఉన్న ఉత్తర భారత రాష్ట్రాలకు వెళతాయి. అది ఉత్తరాదికి రాజకీయ ప్రయోజనాన్ని ఇస్తుంది. ఇక, కొత్త జన గణన తర్వాత జరగాల్సిన డీలిమిటేషన్ ప్రక్రియ, లోక్సభ నియోజకవర్గాలు తక్కువగా ఉండటం వల్ల జాతీయ నిర్ణయాధికారంలో దక్షిణాది రాష్ట్రాల ప్రభావం తగ్గిపోతుందనే భయం బలంగా ఉంది. అందుకే, దక్షిణాది రాష్ట్రాల సీఎంలైన ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు సీఎం స్టాలిన్ ఇటీవల కాలంలో పిల్లల్ని ఎక్కువగా కనాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ఇద్దరు సీఎంలు చేసిన విజ్ఞప్తులకు కర్ణాటక, తెలంగాణ, కేరళల నుండి కూడా మద్దతు లభించింది.దక్షిణాది రాష్ట్రాలు ఇప్పటికే పార్లమెంటులో? కేంద్ర నిధుల పంపిణీలో జనాభా సంఖ్యల ఆధారంగా ఇచ్చే పక్షపాత ధోరణిని విమర్శిస్తున్నాయి. అందుకే, జనాభాను పెంచే లక్ష్యంతో దక్షిణాది రాష్ట్రాలు సమర్థవంతంగా పనిచేయడానికి చర్యలు కూడా తీసుకుంటున్నాయి. భారతదేశంలో వృద్ధాప్య జనాభా పెరగరడం, సంతానోత్పత్తి రేటు తగ్గిపోవడాన్ని ఇటీవలి డేటా స్పష్టం చేస్తోంది. దీని ప్రకారం, 2050 నాటికి, ప్రతి ఐదుగురిలో ఒకరు 60 ఏళ్లు పైబడి ఉంటారని తెలుస్తోంది. దక్షిణాది రాష్ట్రాల్లో అయితే ఇది మరింత ఎక్కువగా జరుగుతున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి.సంవత్సరాలుగా, దక్షిణాది రాష్ట్రాలు వారి మొత్తం సంతానోత్పత్తి రేటు క్రమంగా తగ్గిపోతున్నట్లు గమనించాయి. ఇది సాధారణ స్థాయి కంటే మరింత దిగువకు పడిపోవడంతో ఆందోళనలు పెరుగుతున్నాయి. సంతానోత్పత్తి జాతీయ సగటు రేటు 2.0 కాగా, తెలంగాణలో అది 1.8 గా ఉంది. అదే ఆంధ్రప్రదేశ్‌లో అది 1.7గా ఉంది. ఇక, దక్షిణాది రాష్ట్రాల్లో సంతానోత్పత్తి రేటు 1.6 వద్ద జాతీయ సగటు 2 కంటే కొంచెం తక్కువగా ఉంది. సంతానోత్పత్తి రేటు 1.8 కంటే తక్కువగా ఉంటే సంబంధిత దేశ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల మీద ప్రభావం చూపుతుందని ముంబయ్‌లోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాపులేషన్ సైన్సెస్ కూడా చెబుతోంది.15వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసిన స్థాయిలతో పోల్చితే గత కొన్నేళ్లుగా రాష్ట్రాలకు ఇచ్చిన డెవల్యూషన్ చాలా తక్కువగా ఉందని దక్షిణాది రాష్ట్రాలు ఎప్పుడూ ఫిర్యాదు చేస్తూనే ఉన్నాయి. అలాగే, తక్కువ జనాభా, ఆర్థికంగా బలమైన దక్షిణాది రాష్ట్రాలకు అధికార వికేంద్రీకరణలో కూడా వాటా తక్కువగా ఉంది. అయితే, ఈ కొలమానాల్లో బలహీనంగా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలు కేంద్ర పన్నుల్లో ఎక్కువ వాటాను పొందుతాయి. నిజానికి, దక్షిణాది రాష్ట్రాల్లో ఉన్న19.6% జనాభా నుండి దేశానికి 30% కంటే ఎక్కువ ఉఆఖతో గణనీయమైన సహకారం అందిస్తున్నారు.దక్షిణాది రాష్ట్రాలు 11వ ఆర్థిక సంఘం కింద 21% వాటా కేటాయిస్తే.. అది, 15వ ఆర్థిక సంఘం కింద కేవలం 15.8%కి పన్ను పంపిణీలో తమ వాటాను తగ్గించాయి. ఇది, 2011 జనాభా లెక్కలఆధారంగాజరగడంవల్ల దక్షిణాది రాష్ట్రాలు సెంట్రల్ పూల్‌లో తమ ఆదాయ వాటాను కోల్పోయాయి. కాబట్టి, లోక్‌సభ స్థానాల విభజనపై ఉన్న సందేహాలను కేంద్రం పరిష్కరించాలనే డిమాండ్లు వస్తున్నాయిదక్షిణభారతరాష్ట్రాలు కుటుంబ నియంత్రణ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నాయి. జనన నియంత్రణ చర్యల నుండి మహిళలకు విద్య అందించడం వరకు, జనాభా స్థిరీకరణలో దక్షిణ భారత రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయి.

# అంగన్వాడి పిల్లలకు మంచి పోషకాహారం అందించాలి

**Xవారి పొడవు , బరువు కొలతలు పోషణ ట్రాకర్ లో పొందుపరిచే చర్యలు తీసుకోవాలి**

**Xగ్రోత్ మానిటరింగ్ అవగాహన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య**



కర్నూలు, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర): అంగన్వాడి పిల్లలకు సక్రమమైన పోషకాహారాన్ని అందించాలని, వారి వారి వయసుకు తగ్గ పొడవు , బరువు కొలతలు సక్రమముగా తీసుకొని పోషణ ట్రాకర్ లో ఎక్కించాలని , వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య అంగన్వాడి సిబ్బందిని ఆదేశించారు.మంగళవారం ఉదయం వెల్దుర్తి , కోడుమూరు , కర్నూలు ప్రాజెక్టుల అంగన్వాడి కార్యకర్తలు , సూపర్వైజర్లు ,సిడిపివోల శిక్షణ కార్యక్రమం ను జాయింట్ కలెక్టర్ బి .నవ్య జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. పిల్లల వయసుకు తగ్గ బరువు , పొడవు లను కొలిచి జిల్లా జాయింట్ కలెక్టర్ కు చూపించారు .ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అంగన్వాడి సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ... మన రాష్ట్రం దేశంలోని అన్ని రాష్ట్రాలతో పోల్చినప్పుడు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు, గర్భిణులకు, బాలింత లకు మంచి పోషకాహారాలను అందిస్తోందని కావున మన రాష్ట్ర పిల్లలు, గర్భిణీలు, బాలింతలు , సంపూర్ణమైన ఆరోగ్యంతో ఉండాలని ఆ విధంగా అంగన్వాడి సిబ్బంది మొత్తం కృషి చేయాలని ఇందులో ఎటువంటి తప్పులు పొరపాట్లు జరగరాదని ఆదేశించారు. అంగన్వాడి పిల్లల వయసుకు తగిన పొడవు , బరువు సక్రమంగా రికార్డు చేసి పోషణ ట్రాకర్ లో పొందుపరచాలని ఆదేశించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ నిర్మల మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడి సిబ్బంది అందరూ పిల్లల కొలతలు తీసుకొని అవి వారి వయసుకు తగ్గ విధంగా ఉన్నవా లేవా పరీక్షించుకోవాలని ఏమైనా అనారోగ్య సమస్యలు ఉంటే




స్థానికంగా ఉన్న ఆరోగ్య కేంద్రాల తెలియజేయాలని , వారి సూచనలు మేరకు వారికి ఆరోగ్యపరమైన తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించి వారి ఆరోగ్యాలు బాగుగా ఉండే విధంగా ప్రతిరోజు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లలకు ప్రతిరోజు ఆరోగ్య సూత్రాలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లల బరువు , పొడవులు కొలిచే సాధనాలైన ఇన్ఫేంటో మీటర్ , స్టిడో మీటర్ ద్వారా ప్రత్యక్షంగా పిల్లల బరువు పొడవు కొలుచు విధానాన్ని చూపించారు. పోషణ ట్రాక్టర్ పిల్లల పొడవు బరువు నమోదు చేసే విధానాన్ని వివరించారు. ఈ అవగాహన కార్యక్రమానికి కోడుమూరు, వెల్దుర్తి, కర్నూలు ప్రాజెక్టు లకు చెందిన సిడిపిఓ లు వరలక్ష్మమ్మ, అనురాధమ్మ ,మద్దమ్మ ,బాలమ్మ , నరసమ్మ మరియు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# అశాంతికి కారణం అజ్ఞానమే-ఆత్మ జ్ఞానమే మోక్ష కారకం

**శ్రీశ్రీశ్రీ ప్రణవానందగిరి స్వామిజీ**

**అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీశ్రీశ్రీ రాజయోగానంద గీతామందిర ద్వాదశ వార్షికోత్సవం**





పత్తికొండ, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర): అశాంతికి కారణం అజ్ఞానమని, ఆత్మ జ్ఞానమే మోక్ష కారకమని ఉరవకొండ గవిమఠం పీఠాధిపతులు డాక్టర్ శ్రీశ్రీశ్రీ కరిబసవ రాజేంద్ర మహా స్వామిజీ ఉద్బోధించారు. పత్తికొండ మండలం పెద్ద హుల్తి గ్రామంలో వెలసిన శ్రీరాజయోగానంద గీతామందిరం ద్వాదశ వార్షికోత్సవం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పీఠాధిపతులు, మఠాధిపతులచే వేదాంత మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామిజీలు ప్రవచిస్తూ ఈనాడు సమాజానికి ఎదురవుతున్న అనేక సవాళ్ళను అధిగమించాలంటే సనాతన ధర్మ వ్యాప్తియే మార్గమని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో లత్తవరం శ్రీ ఉమామహేశ్వర పీఠాధ్యక్షులు ప్రణవానందగిరి స్వామి, ఉరవకొండ గవిమఠము పీఠాధిపతులు కరిబసవ రాజేంద్ర మహాస్వామి, శంకరానందగిరి సేవాశ్రమము కొక్కెరచేడు శ్రీ గురు చరణానందగిరి మాతాజీ, శ్రీ కాశినాయన అన్నదానఆశ్రమం నిత్యానంద భారతి స్వామి, చాగలమర్రి వేదాంత ఫౌండేషన్ శివరామానంద ఆశ్రమం శ్రీ అభినవ శంకరానందగిరి స్వామి, రాయదుర్గం శ్రీ రాజవిధ్యానందాశ్రమం పీఠాధిపతులు శ్రీ వాసుదేవానంద స్వామి, విశాఖపట్నం అనాధీశ్వర పీఠాధిపతులు శ్రీ శివానంద మాతాజీ, శ్రీ చిన్మయ మిషన్ కర్నూలు బాధ్యులు స్వామిని సుప్రేమానంద, ఉమామహేశ్వర పీఠం మఠాధిపతి మహేశ్వరానందగిరి స్వామి, తిరుపతి తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ఆశ్రమ అధ్యక్షులు ఎస్. శ్రీనివాసానంద స్వామి , కార్యదర్శి భీమలింగారెడ్డి, కోశాధికారి కారుమంచెప్ప, వెంకటేశ్వర్లు, హుల్తెన్న , శేఖర్, నాగరాజు తోపాటు వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. స్వామిజీలను అందరినీ రెండు వాహనాలలో పురవీధులగుండా ఊరేగింపు నిర్వహించారు.

# ఇరువర్గాలపై బైండవర్ కేసులు నమోదు -ఎస్సై శివాంజల్



మంత్రాలయం , ఫిబ్రవరి 11, (శ్రీచక్ర) :మండల పరిధిలోని చెట్నిహల్లి గ్రామంలో నెలకొన్న శ్మశాన వాటిక సమస్య పై ముందు జాగ్రత్త చర్యగా ఇరువర్గాల పై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ శివాంజల్ తెలిపారు. ఫిబ్రవరి 2 వ తేదీన శ్మశాన వాటిక విషయంలో బిసి సామాజిక వర్గానికి, ఎస్సీ వర్గానికి వివాదం చెలరేగి జిల్లా, డివిజన్ స్థాయిలో ఇరువర్గాల వారు పోటాపోటీగా ఫిర్యాదు చేసుకోవడంతో మంగళవారం సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఎస్పీ ఉపేంద్ర బాబు, తహసీల్దార్ ఎస్ రవి, సిఐ రామాంజులు, కోసిగి సిఐ మంజునాథ్ ల ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది బందోబస్తు మధ్య గ్రామ పరిసరాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా శ్మశాన వాటిక పై తీసుకునే నిర్ణయం పై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పీ ఉపేంద్ర బాబు, సిఐ ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణకు ఇరువర్గాల నుంచి 32, 32 మంది పై మొత్తం 64 మంది పై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

# కర్నూలు జిల్లా పశ్చిమప్రాంతంలో పెండింగులో ఉన్న నీటి ప్రాజెక్టులను వెంటనే పూర్తిచేయాలి,

**రాష్ట్ర ప్రభుత్వం కర్నూలు జిల్లాలో వలసలను నివారించి,ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలి, కర్నూలు జిల్లాను ఎడారి ప్రాంతంగా మార్చిన గత ప్రభుత్వాలు,**

**ఉపాధి కరువై,బతుకు భారమై వలస బాట పట్టిన కర్నూలు జిల్లా ప్రాంతవాసులు,**

ఎమ్మిగనూరు,ఫిబ్రవరి, 11 (శ్రీ చక్ర):-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రాయలసీమలో అత్యంత వెనుకబడిన కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలోని వలసలు నివారించి ఇక్కడ ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, పెండింగ్ లో ఉన్న నీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం .సత్యన్న డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని సోమప్ప సర్కిల్ నందు అఖిల భారత రైతు కూలీ సంఘం( ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న మాట్లాడుతూ రాయలసీమలో అత్యంత వెనుకబడిన కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో రైతాంగం పూర్తిగా కరువు కాటకాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రోజువారి కూలీ కోసం వలసలకు ఇతర ప్రాంతాలకు వెళ్లి జీవనం కొనసాగించేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఈ ప్రాంతంలో ఉన్న నీటి ప్రాజెక్టులు రాజోలి బండ డైవర్షన్ స్కీమ్(ఆర్డీఎస్) కుడికాలువ, గుండ్రేవుల ప్రాజెక్టు, వేదావతి ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని తెలిపారు.రైతులకు వలసలు నివారించేందుకు ఈ ప్రాంతంలో ప్రభుత్వ కర్మాగారాలు స్థాపించాలని డిమాండ్ చేశారు. పులికనుమ ప్రాజెక్టు, గురు రాఘవేంద్ర ప్రాజెక్టు పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయించాలని కోరారు. ఈనెల ఫిబ్రవరి చివరిళి7:24 ఖఛ, 2/11/2025ి +91 97038 60909: వారంలో జరిగే శాసనసభ సమావేశాలనందు కర్నూలు జిల్లాలోని శాసన సభ్యులందరూ పశ్చిమప్రాంతంలో ఎడారిగా మారిన కర్నూలు జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపైన, పెండింగ్లో ఉన్న నీటి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని, వెనుకబడిన కరువు ప్రాంతాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని, ఆదోని మెడికల్ కళాశాల పనులను పునప్రారంభించి త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని జిల్లాలో రైతుల ఎదుర్కొంటున్న తదితర అంశాలపై చర్చించి నిధులు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు హనుమంతప్ప,నాగేంద్ర పెద్దారెడ్డి,డివిజన్ నాయకులు నరసింహులు, ఉరుకుంద, రాఘవేంద్ర ,మునయ్య ఆంజనేయ ,మర్రి స్వామి, ఐ. ఎఫ్ .టి .యు నాయకులు ఎన్ బాలరాజు,బాబు, నాగరాజు సంజన ఎల్లప్ప, పి వై ఎల్ డివిజన్ నాయకులు మునెప్ప, అశోక్ ప్రభుదాస్ ,రాజు ,రమేష్, రామన్న తదితరులు పాల్గొన్నారు.




# గోనెగండ్లలో తాగునీటి నివారణకు చర్యలు,



ఎమ్మిగనూర్, ఫిబ్రవరి,10 (శ్రీచక్ర):- గోనెగండ్ల మండలంలోని గత కొన్ని రోజులుగా త్రాగునీటి ఎద్దడి సమస్యను పరిష్కరించుటకు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సమస్య పరిష్కారానికై ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి.జయనాగేశ్వర్ రెడ్డి చొరవ తీసుకొని గోనెగండ్ల గ్రామంలో అచ్చు గట్ల వీధిలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముందు జాగ్రత్తతో త్రాగు నీటి ఎద్దడి నివారణకై, ఎటువంటి త్రాగునీటి సమస్య రాకుండా కొత్తగా పైప్ లైన్లు వేయడంతో త్రాగునీటి సమస్య నివారణకు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గోనెగండ్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ హైమావతి, అడ్వకేట్ చంద్రశేఖర్, అచ్చు కట్ల ఫక్రుద్దీన్ ,అచ్చు కట్ల మమ్మద్, అచ్చుకట్ల జిలాన్ అల్లబండ మహబూబ్, పూజారి మందకల్,కోటికల్ రఫీ,అచ్చుకట్ల మహబూబ్ బాషా, వలి,వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# డబ్బులు ఇస్తే ఉద్యోగాలు రావు

**పోటీ పరీక్షలు, ప్రతిభ ఆధారంగానే ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగాలు వస్తాయి**

**ఏ ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగాలు కూడా మధ్యవర్తుల ద్వారా రావు**

**నిరుద్యోగ యువత దళారుల మాటలు నమ్మి, డబ్బులు ఇచ్చి, మోస పోవద్దు**

**దళారాలు ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో ఆశ కలిగించి, నమ్మించి ...**

**మోసాలు చేస్తారు జాగ్రత్త**

**నిరుద్యోగ యువత ఇలాంటి మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి**


**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

కర్నూలు, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర): ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ డబ్బులు తీసుకొని దళారులు మోసాలు చేస్తున్నారని , మోసపోయిన బాధితులు తమకు న్యాయం చేయాలని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ దృష్టికి తీసుకు వచ్చారు. జిల్లా ప్రజలు , నిరుద్యోగ యువత ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ జరిగే మోసాల బారిన పడకుండా ఉండాలని జిల్లా ఎస్పీ మంగళవారం విజ్ఞప్తి చేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ



ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగాలు రిక్రూట్ మెంట్ నోటిఫికేషన్ ద్వారా పోటీ పరీక్షలు నిర్వహించి ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు ఇస్తాయన్నారు. సాఫ్ట్ వేర్ జాబ్స్, బ్యాంకులలో ఉద్యోగాలు , సచివాలయాలలో ఉద్యోగాలు , హోంగార్డ్సు ఉద్యోగాలు , కోర్టు, ఫుడ్ కార్పోరేషన్ లో ఉద్యోగాలంటూ పలు రకాల ఉద్యోగాల పేరుతో వివిధ రకాలుగా దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోతూనే ఉన్నారన్నారు. ఏ ఉద్యోగం అయినా మధ్యవర్తుల ద్వారా రాదు. ఎవరైనా వచ్చి డబ్బులు ఇస్తే ఉద్యోగాలు ఇప్పిస్తామంటే అలాంటివి నమ్మిమోసపోవద్దన్నారు. అమాయకులనే లక్ష్యంగా ఎంచుకుని ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి దళారులు మోసాలకు పాల్పడుతున్నా రన్నారు. ఎక్కడైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి, డబ్బులు వసూలు చేసే వారి గురించిన సమాచారాన్ని స్థానిక పోలీసు స్టేషన్లో ముందుస్తుగా ఫిర్యాదు చేసి తెలియజేయాలన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసే వారిపై కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యోగాల పేరుతో మోసపోతున్న ఫిర్యాదులు ఎక్కువగా అవుతున్నా కారణంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉద్యోగాల పేరుతో దళారుల మాటలు నమ్మిమోసపోవద్దని, డబ్బులు ఇచ్చి నష్టపోవద్దని పోటీ పరీక్షలు, ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా యువతకు, విద్యార్థులకు, జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## స్మశానవాటిక సమస్యపై విచారణ -ఇరువర్గాల పెద్దలను విచారించిన సబ్ కలెక్టర్-డీఎస్పీ అధ్వర్యంలో భారీ బందోబస్తు



మంత్రాలయం, ఫిబ్రవరి 11,(శ్రీచక్ర) : మంత్రాలయం మండల పరిధిలోని చెట్నీహల్లి గ్రామంలో ఉన్న స్మశాన వాటిక పై మంగళవారం ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ విచారణ చేపట్టారు. బిసి సామాజిక వర్గం సంబంధించిన చెట్నీహల్లి గ్రామస్తులు సోమవారం కర్నూలు జిల్లా కార్యాలయంలో ప్రజా పరిష్కర వేదిక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నవ్య కు వినతి పత్రం అందజేశారు.అలాగే ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కు దళితులు స్మశానవాటిక సమస్యను పరిష్కరించాలని వినతిపత్రాలు సమర్పించారు. ఆ స్మశానవాటిక సమస్య పరిష్కర నిమిత్తం జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కు ఆదేశాలు జారీ చేశారు. అందులో భాగంగా మంగళవారం చెట్నెహళ్ళి గ్రామంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ , ఎమ్మిగనూరు డిఎస్పి ఉపేంద్ర బాబు తో కలిసి స్మశానవాటికలను సందర్శించారు . ముందుగా మంత్రాలయం తహసిల్దార్ కార్యాలయంలో డిఎస్పీ ఉపేంద్ర బాబు , తహశీల్దార్ రవి సమక్షంలో ఇరువర్గాల పెద్దలను పిలిపించుకొని వేరువేరుగా విచారణ చేశారు. అనంతరం చెట్నెహళ్ళి గ్రామానికి చేరుకొని సర్వేనెంబర్ 113, 125,126 స్మశానవాటిక సంభవించిన భూమిలను పరిశీలించారు. సర్వే నెంబర్ 125,126, స్మశానవాటికకు వెళ్ళేందుకు రస్తా లేకపోవడంతో పొలంగట్లపై వెళ్లి సందర్శించారు. అనంతరం గ్రామ పెద్దలతో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ సమగ్ర నివేదికను ఉన్నతాధికా రుల దృష్టికి తీసుకెళ్లి అందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చి వెళ్లిపోయా రు.విచారణ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎమ్మిగనూరు డిఎస్పీ ఉపేంద్ర బాబు నేతృత్వంలో మంత్రాల యం సిఐ రామానుజులు , కోసిగి సిఐ మంజూనాథ్ , ఎస్ఐ చంద్రమోహన్ , మంత్రాలయం ఎస్ఐ శివాంజులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు కార్యక్రమంలో మండల సర్వేయర్ ఆశోక్ , ఆర్ఐ ఆదాం , గ్రామ విఆర్వో భీమన్న , పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# దైవం మానుష రూపేణ అన్న సూక్తి ఘంటసాల అక్షర సత్యం

## సీనియర్ వైద్యులు శంకర్ శర్మ



కర్నూలు, ఫిబ్రవరి 11(శ్రీచక్ర): దైవం మానుష రూపేణ అన్న సూక్తి ఘంటసాల విషయంలో అక్షర సత్యం అనీ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. ఆయన నిజంగా దైవ స్వరూపుడు, మానవాళికి తన గానామృతం ద్వారా ఎన్నో రోగాలను నయం చేస్తూ ఆరోగ్యాన్ని పంచి ఇచ్చిన మహామనీషి అని ఆయన కొనియాడారు. భేషజాలు, ఈర్ష్యా ద్వేషాలు లేని నిష్కల్మషమైన నిర్మల హృదయుడు ఘంటసాల అని, ప్రపంచమంతా గర్వించదగ్గ గాన గంధర్వుడు ఘంటసాల అని ఆయనను స్మరించుకోవడం ఈరోజు చాలా ఆనందకరమన్నారు. మంగళవారం పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 51 వ వర్ధంతి సందర్భంగా పద్మశ్రీ ఘంటసాల గాన కళా సమితి సభ్యులు, ఆయకరభవన్ ఎదురుగా ఉన్న ఘంటసాల విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ భవానీ ప్రసాద్ మాట్లాడుతూ, హే కృష్ణ ముకుందా మురారి అని ఘంటసాల గొంతెత్తి పాడితే ప్రపంచమే ఉలిక్కిపడి చూస్తుంది! ఆయన వర్ధంతి ఇంత ఘనంగా జరుగుతున్నందుకు చాలా ఆనందంగా ఉంది, ఇలాగే ఈ సంస్థ మూడు పువ్వులు ఆరు కాయలు లాగా కార్యక్రమాలను నిర్వహించాలని ఆశిస్తున్నానని తెలిపారు. డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ పద్మశ్రీ ఘంటసాల గాన కళా సమితి వారు జయంతి మరియు వర్ధంతులను ఏ సంవత్సరం ఒదిలి పెట్టకుండా, ఘనంగా నిర్వహిస్తున్నందుకు చాలా గర్వపడుతున్నానని తెలిపారు. ఆయన విగ్రహ ఆవిష్కరణ కోసం అవిరళ కృషిని చేస్తానని ప్రతిన బూనారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన డాక్టర్ సీతారాం , పతి ఓబులయ్య, డాక్టర్ నగేష్, జాయింట్ కలెక్టర్ కొండయ్య తమ తమ సందేశాలతో సభ్యులను ఉత్తేజపరిచారు. కొండయ్య చల్లని వెన్నెలలో అనే పాటతో, మరియు శ్రీనివాస్ శివశంకరి అనే పాటతో, కర్నూలు సుశీలమ్మ, సుధారాణి, ఎలమర్తి రమణయ్య ఘంటసాల గారి మధుర గీతాలను ఆలపించి సభ్యులను అలరించారు. రాఘవేంద్ర ప్రసాద్ వందన సమర్పణతో కార్యక్రమం ఘనంగా ముగిసింది. ఇందులో జగన్నాథ్ గుప్తా, మధుసూదన్, బి ఎస్ రావు, రాముడు నగేష్ మొదలగువారు పాల్గొన్నారు.

# పార్టీ మారే ప్రసక్తే లేదు..

**-పార్టీ మారుతున్నట్లు వస్తున్న ప్రచారం అవాస్తవం**

**-- వైసీపీలోనే కొనసాగుతా**

**మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి**

మంత్రాలయం , ఫిబ్రవరి 11,(శ్రీచక్ర) : పార్టీ మారే ప్రసక్తే లేదని సోషల్ మీడియా ,కొన్ని న్యూస్ చానల్ లో పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో ఆయన పార్టీ మారడం లేదంటూ వీడియో ను విడుదల చేశారు.పార్టీ మారుతున్నట్లు వస్తున్న ప్రచారంలో నిజం కాదన్నారు. ఎప్పటికీ వైఎస్సార్సీపీపార్టీ లోనే ఉంటామని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెంట నడుస్తానన్నారు. వ్యక్తిగత సమస్యల వల్ల పార్టీ కార్యక్రమాలకు కొంత దూరంగా ఉన్నాను తప్పా పార్టీ మారే ఆలోచన లేదన్నారు. నాతో పాటు నా కుటుంబ సభ్యులు, మండల నాయకులు ఆధ్వర్యంలో కార్యక్రమాలు కొనసాగిస్తున్నామన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్. రాజశేఖరరెడ్డి సమయంలో పార్టీ లోకి చేరినప్పటి నుంచి వైయస్ కుటుంబం వెంట ఉంటామన్నారు.వైఎస్సార్ సీపీ హయాంలో మంత్రి పదవి వద్దని మంత్రాలయం నియోజకవర్గ అభివృద్ధి కి ముఖ్యమని , ఉద్దేశ్యంతో నియోజకవర్గ అభివృద్ధికి నిధు లు తీసుకురా వడం జరిగింద న్నారు.



# ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు మానవతా కోణంలో ఆలోచించి భద్రతా చర్యలు తీసుకోవాలి

**×జాతీయ రహదారులపై యాక్సిడెంట్ స్పాట్ లలో నిబంధనల ప్రకారం కచ్చితంగా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలి :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**





కర్నూలు, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర): ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు మానవతా కోణంలో ఆలోచించి సమన్వయంతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా నేషనల్ హై వే, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ హైవే ల్లో నిబంధనల ప్రకారం సైన్ బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్స్ తదితర చర్యలు తీసుకున్నారా లేదా అన్ని జాతీయ రహదారులపై సంబంధిత శాఖల అధికారుల టీమ్ తో వెళ్లి పరిశీలించాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ ఈ ని ఆదేశించారు..వారం, పది రోజుల్లోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు..నిబంధనల ప్రకారం చర్యలు లేకుంటే, వాటిని ఏర్పాటు చేసేలా నేషనల్ హైవే ఉన్నతాధికారుల దృష్టికి ప్రతిపాదనలు పంపిస్తామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు నేషనల్ హైవే ల పై 37 బ్లాక్ స్పాట్లలో ఏర్పాటుచేసిన సైన్ బోర్డులు రంబుల్స్ ట్రిప్స్ స్పీడ్ బ్రేకర్లు తదితర చర్యలకు సంబంధించిన ఫోటోలను పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. నేషనల్ హైవే రహదారుల్లో భద్రతా చర్యలు తీసుకుంటున్న విధంగా ఆర్ అండ్ బి రోడ్లని జరిగే ఆక్సిడెంట్ స్పాట్ ప్రదేశాల్లో కూడా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కోడుమూరు రోడ్ లో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి, వాటి నివారణకు ఏమి చేయగలమో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ ఈ ని ఆదేశించారు. ప్రతి నెలా సమావేశానికి వచ్చే ముందు రహదారుల భద్రత కు సంబంధించి మరమ్మత్తులు ఎక్కడ చేయాలి, మన పరిధిలో చేయగలిగినవి ఏవి, ఏ పనులు చేపట్టాలి అన్న పూర్తి వివరాలతో, సరైన అంచనా నివేదికలతో రావాలని కలెక్టర్ ఆర్ అండ్ ఎస్ ఈ ని ఆదేశించారు. యాక్సిడెంట్ కేసులు ఎక్కువగా జరుగుతున్నాయని, ర్యాష్ డ్రైవింగ్ తదితర అంశాలపై వీడియో లు రూపొందించి కళాశాలల్లో విద్యార్థులకు ప్రదర్శించి చూపాలని కలెక్టర్ డిటీసీ ని ఆదేశించారు. యువతకు అవగాహన కల్పించే విధంగా విరివిగా అవగాహనా సదస్సులను ఏర్పాటు చేయాలన్నారు. హిట్ అండ్ రన్ కి సంబంధించి పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. గ్రామాల నుండి హైవే కి కనెక్ట్ అయ్యే అప్రోచ్ రోడ్ల వద్ద స్పీడ్ బ్రేకర్ లు, గ్రిల్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. ఎల్లమ్మ తల్లి గుడి దగ్గర అప్రోచ్ రోడ్డు కు సంబంధించి త్వరితగతిన భూసేకరణ ను పూర్తి చేయాలని కలెక్టర్ ఎన్హెచ్ అధికారులను ఆదేశించారు. పెద్దపాడు నుండి హైదరాబాద్ ఎన్హెచ్ కు లింక్ చేస్తూ ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటుకు సంబంధించి 6.5 ఎకరాల భూ సేకరణ కి ఎంత ఖర్చు అవుతుందో నివేదిక సమర్పించాలని కలెక్టర్ అడిషనల్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు..ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణం వల్ల ట్రాఫిక్ రద్దీ చాలా తగ్గుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.. సూరత్ హైవే రోడ్డు పనులు ఎప్పుడు పూర్తి చేస్తారని కలెక్టర్ సంబంధిత ఎన్ హెచ్ పిడి ని అడిగి తెలుసుకున్నారు. బళ్లారి చౌరస్తా వద్ద ఉన్న ఆంజనేయ స్వామి గుడి దగ్గర ఫ్రీ లెఫ్ట్, బస్ స్టాండ్ నుండి బెంగళూర్ రోడ్ కు వెళ్ళ వాహనాల కోసం ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటుపై అధికారులతో చర్చించారు.. ఇందుకు సంబంధించి త్వరితగతిన అవసరమైన చర్యలను తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల బయట ట్రాఫిక్ రద్దీ తగ్గించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని హాస్పిటల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ను ఆదేశించారు.. రాజ్ విహార్ వద్ద శాటిలైట్ బస్ స్టాండ్ ఏర్పాటు కు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్టీసీ ఆర్ ఎంను ఆదేశించారు. నేషనల్ హైవే ల పై సిటీ స్టార్టింగ్ ప్లేస్ నుండి సీ సీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ గ్రామాల నుండి హైవే కి కనెక్ట్ అయ్యే అప్రోచ్ రోడ్ల వద్ద స్పీడ్ బ్రేకర్ లు తప్పకుండా ఏర్పాటు చేయాలన్నారు..ఎక్కడ ఏర్పాటు చేయాలో వివరాలు ఇస్తామని ఎస్పీ నేషనల్ హైవే అధికారులకు తెలిపారు.. నేషనల్ హై వే ల పై కొన్ని బ్లింకర్ లు లేవని, డార్క్ గా ఉందని, మల్టీ కలర్ బ్లింకర్ లు ఏర్పాటు చేయాలని, అదే విధంగా రేడియం, జిగ్ జాగ్ లను ఏర్పాటు చేయాలని ఎస్పీ నేషనల్ హై వే అధికారులను ఆదేశించారు. నేషనల్ హైవే లలో రోడ్ సైడ్ లో వాహనాలు ఆపడం ద్వారా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ట్రాఫిక్ పోలీసులతో పాటు నేషనల్ హైవే పెట్రోలింగ్ వాహనాల ద్వారా కూడా రోడ్ సైడ్ వాహనాలను ఆపకుండా చర్యలు తీసుకోవాలని ఎస్పీ నేషనల్ హైవే అధికారులకు సూచించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, డిటిసి శాంతకుమారి, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఏవో సింధు సుబ్రమణ్యం, నేషనల్ హైవే పిడి లు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో గంజాయి సాగు, మత్తు పదార్థాల సరఫరా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టే విధంగా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా






కర్నూలు, ఫిబ్రవరి, 11 (శ్రీచక్ర): జిల్లాలో గంజాయి సాగు, మత్తు పదార్థాల సరఫరా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టే విధంగా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నార్కోటిక్స్ కో ఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పాఠశాల, కళాశాలలో ఇందుకు సంబంధించి శాశ్వతంగా ఉండే విధంగా హోర్డింగ్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ఇందుకు సంబంధించిన డిజైన్ ఎస్పీ గారి నుండి వస్తుందని, ఆ మేరకు హోర్డింగ్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ డీఈవో ను ఆదేశించారు. విద్యార్థులకు పాఠాల బోధన కోసం 600 పాఠశాలలను కనెక్ట్ చేస్తూ వర్చువల్ ల్యాబ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, దాని ద్వారా జిల్లాలో అన్ని పాఠశాలల ఉపాధ్యాయులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డిఈఓను ఆదేశించారు. యూట్యూబ్ లింక్ ను కూడా క్రియేట్ చేసి అన్ని పాఠశాలలు, కళాశాలలు ఈ సదస్సులో పాల్గొనేలా చూడాలని కలెక్టర్ డీఈవో ను ఆదేశించారు.. పొలాల్లో గంజాయి సాగు పై పూర్తి నిఘాను ఉంచాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు.. పాఠశాలల్లో ఇప్పటి వరకు ఎన్ని అవగాహనా సదస్సులు నిర్వహించారు. ఆర్టీసీ బస్సుల్లో ఎన్ని తనిఖీలు చేశారు నివేదికను అందజేయాలని కలెక్టర్ డీఈవో, ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు. అదే విధంగా సంబంధిత శాఖ అధికారులు అందరూ యాక్షన్ టేకెన్ రిపోర్ట్ ను అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో కూడా గంజాయి సాగుపై నిఘా ఉంచాలని, అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అటవీ శాఖ అధికారిని ఆదేశించారు. నగరంలోని బంగారు పేట నివాసులకు జీవనోపాధి మార్గాలు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ఎక్సైజ్, బిసి సంక్షేమం,పోలీస్, డి ఆర్ డి ఏ అధికారులు ఈ అంశంపై వారితో మాట్లాడి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాల కల్పన పై చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి స్వయం ఉపాధి కల్పన, ఫ్యాక్టరీ ల్లో ఉద్యోగాల కల్పన తదితర మార్గాలపై దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్తు పదార్థాల వినియోగం, సరఫరా పై పూర్తి స్థాయిలో కట్టడి చేయడానికి ఈగల్స్ అనే విభాగాన్ని చేసిందన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అన్ని కళాశాలలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను కోఆర్డినేటర్స్ గా నియమించడంతో పాటు ప్రతి పాఠశాలకు ఒక పోలీసును కోఆర్డినేటర్ గా నియమిస్తున్నామన్నారు. అదే విధంగా మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాలపై ప్రజలకు తరచూ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.. జిల్లా నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే బస్సులు, రైళ్ళ ద్వారా రవాణాను పూర్తిగా అరికట్టేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సంబంధిత అధికారులను ఆదేశించారు.. ముఖ్యంగా హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్లే బస్సులపై నిఘా ఉంచాలన్నారు. ఈ అంశంపై డ్రైవర్లు, కండక్టర్లకు అవగాహన కల్పించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ప్రతి పాఠశాల, కళాశాలలలో హోర్డింగులు ఏర్పాటు చేయాలన్నారు. బంగారు పేట ప్రాంతంలో నివసిస్తున్న వారికి వీటిపై అవగాహన కల్పించి ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, టౌన్ డిఎస్పీ బాబు ప్రసాద్, డిటిసి శాంతకుమారి, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ పాల్, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, అదనపు మున్సిపల్ కమిషనర్ ఆర్జీవి కృష్ణ, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సింధు సుబ్రహ్మణ్యం, ఎక్సైజ్ సూపరిన్టెండెంట్ సుధీర్ కుమార్, రాయలసీమ, పుల్లారెడ్డి, క్లస్టర్ యూనివర్సిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబావారికి అన్నాభిషేకం





భీమవరం ఫిబ్రవరి 11 శ్రీచక్ర.భీమవరం 14వ వార్డులోని శ్రీఅభయసాయి ధ్యాన మందిరం ( మినిషిర్డి) 32వ వార్షిక మహోత్సవాలలో భాగంగా మంగళవారం సంప్రదాయబద్ధంగా సాయిబాబా వారికి మంగళవారం అన్నాభిషేకం నిర్వహించారు. నిమ్మన రంగ ప్రసాద్, హాణిత దంపతులచే బాబావారికి 22 ద్రవ్యాలతో సంప్రదాయ బద్దంగా వేదమంత్రాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వైభవంగా అన్నాభిషేకం చేసి బాబావారికి ప్రత్యేక అలంకరణ చేశారు. అన్నదానంలో అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టీ నిమ్మల శారదా సాయి, శివకుమార్ దంపతులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు మానసిక ఒత్తిడికి గురికాకూడదు....!

### డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు.




రామచంద్రపురం, ఫిబ్రవరి 11(శ్రీచక్ర)గర్భిణీ స్త్రీలు మానసిక ఒత్తిడికి గురికాకూడదని సమతుల్యమైన ఆహారం తీసుకుని చిన్నపాటి వ్యాయామాలు కూడా చేయాలని అలియన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్ పర్సన్ మరియు రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు .కరప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పద్మారం అలయన్స్ క్లబ్ అధ్యక్షులు పెంకే సేవ కోశాధికారి వీరభద్రరావు ఆధ్వర్యంలో ప్రతినెల గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు . ముఖ్యఅతిథిగా అలయన్స్ క్లబ్ గవర్నర్ అలై వనం శ్రీనివాసరావు హాజరై క్రమం తప్పకుండా గర్భిణీ స్త్రీలు డాక్టర్ని సంప్రదించి వారి సూచనల సలహాలు మేరకు పలు జాగ్రత్తలు తీసుకొని మంచి ఆహారాన్ని కూడా తీసుకోవాలని చెప్పారు .కార్యక్రమంలో డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంచివాడు మృదుస్వభావి పేరా బత్తుల రాజశేఖర్ పోటీ చేయుచున్నారు కావున ఓటు ఉన్న పట్టభద్రులందరూ వారిని సమర్ధించి ఒకటో నెంబర్ ప్రాధాన్యత ఓటును వేయాలని కోరారు. కార్యక్రమంలో నులుకుర్తి వెంకటేశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షులు దేవు వెంకన్న ,మండల మహిళా అధ్యక్షులు వెంకటలక్ష్మి ,జనసేన మండల అధ్యక్షులు బండారు మురళి ,ముద్రగడ రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## భూ సంబంధిత కోర్టు కేసులు, తగదాలు త్వరితగతిన పరిష్కారం అయ్యేలా ప్రత్యేక దృష్టి పెట్టాలి.- జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి



భీమవరం ఫిబ్రవరి 11 (శ్రీ చక్ర)మంగళవారం జిల్లా కలెక్టరేట్ జాయింటు కలెక్టరు ఛాంబరు నందు జిల్లా రెవిన్యూ అధికారి, ఆర్డీవోలు, మండల తహశీల్దార్లు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తో భూ సంబంధిత కోర్టు కేసులు, భూ సంబంధిత తగదాలు పరిష్కారంపై గూగుల్ మీట్ జిల్లా జాయింటు కలెక్టరు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ అమరావతి ఉన్నత న్యాయస్థానంలో పెండింగ్ ఉన్న భూ సంబంధిత కోర్టు కేసులు, భూ సంబంధిత తగదాలు, తదితర కేసులు త్వరితగతిన పరిష్కారం అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. అన్ని పెండింగు కేసులపై కౌంటర్లను ఎప్పటికప్పుడు దాఖలు చేసి, కేసులు పరిష్కారంకు సమయస్ఫూర్తితో వ్యవహరించాలన్నారు. భూ పరిపాలనా వారి సూచనలను జిల్లా అధికారులకు వివరిస్తూ, కౌంటరు అఫిడవిట్లు దాఖలు చేసి కోర్టు ఉత్తర్వులను అమలుపరిచి, ప్రభుత్వ ఆస్తులను, భూములను కాపాడాలని జిల్లా జాయింటు కలెక్టరు టి. రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. గూగుల్ మీట్ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఛాంబరు నుండి జిల్లా రెవిన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు, నరసాపురం, భీమవరం, తాడేపల్లిగూడెం ఆర్డీవోలు దాసిరాజు, కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఖతీబ్ కౌసర్ భానో వారి కార్యాలయం నుండి హాజరయ్యారు.

## భీమవరం ప్రాజెక్టు పరిధిలో 33 పోషణ వాటికలు

### చింతలకూటిగరువు లో న్యూట్రీషన్ కిట్స్ ఆకుకూరలు పంపిణీ




వీరవాసరం ఫిబ్రవరి 11,శ్రీ చక్ర భీమవరం ప్రాజెక్టు పరిధిలో 33 పోషణ వాటికలు ఏర్పాటు చేయటం జరిగింది.వీటిలో 8 రకాల ఆకుకూరలు తో పాటు పోషక విలువలు కలిగిన మొక్కలు పెంపకం చేపట్టటం జరిగింది. దీనిలో భాగంగా వీరవాసరం మండలం లో 17 పోషణ వాటికలు ఉన్నాయి..వీటిలో సేంద్రియ విధానంలో పెంచిన ఆకుకూరలు ను గర్భిణీ లకు పంపిణి చేయటం జరుగుతుందని అంగన్వాడి సూపర్వైజర్ మంగళవారం తెలిపారు వీరవాసరం మండలం రాయకుదురు సెక్టార్




చింతలకోటి గరువుఅంగన్వాడీ కేంద్రం లో సి డి పి ఓ టి కె వి లక్ష్మి కాంతం సూపర్వైజర్ పి బి వి ఎల్ సరోజిని చేతుల మీదుగా న్యూటీషన్ కిట్స్ ఆకుకూరలు పంపిణీ చేయటం జరిగింది. చక్కని ఆకుకూరలు పెంచిన అంగన్వాడీ కార్యకర్త జానకి, సహాయకురాలు సావిత్రి లను సి డి పి ఓ అభినందించారు

## భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలం..

### -మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్ సుబ్బలక్ష్మి, ఎవి తేజ.









వీరవాసరం: ఫిబ్రవరి 11 శ్రీ చక్ర భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్ సుబ్బలక్ష్మి, ఎవి తేజ అన్నారు. రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా మంగళవారం వీరవాసరం మద్దాల రామకృష్ణమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని, ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. కాబట్టి వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పాఠశాల హెచ్ఎం జుత్తిగా శ్రీనివాస్, చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని, ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో పంపన సాయిబాబా, ఉపాధ్యాయులు ఫణి, శ్రీనివాస్ రావు విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టభద్రులందరికీ ప్రభుత్వం ద్వారా న్యాయం చేస్తాం ...!

### డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు.





రామచంద్రపురం , ఫిబ్రవరి 11(శ్రీచక్ర) పట్టభద్రులు అందరికీ ఎంబీఏ కూటమి ప్రభుత్వం న్యాయం చేస్తాదని ,మృదుస్వభావి అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ పేరాబుత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని, ఒకటో నెంబర్ ప్రాధాన్యత ఓటును ఇవ్వాలని డాక్టర్ చప్పిడి,నులుకుర్తి కోరారు. కరప మండలం కరప గ్రామంలో రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి నులుకుర్తి వెంకటేశ్వరరావు మండల టిడిపి అధ్యక్షులు దేవ్ వెంకటేశ్వరరావు మరియు జనసేన మండల అధ్యక్షులు బండారు మురళి ముద్రగడ రమేష్ కోటికలపూడి దుర్గారావు బిజెపి నాయకులు మరియు మండల మహిళా అధ్యక్షురాలు వెంకటలక్ష్మి తదితరులతో కలిసి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబ త్తుల రాజశేఖర్ గెలుపు కొరకు కడప పంచాయతీ ఆఫీసు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ తహసిల్దార్ ఆఫీస్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం, ఎంఈఓ ఆఫీసు స్థానిక రక్షక భట నిలయం అన్ని ఆఫీసుల్లోనూ రాజశేఖర్కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్ట భద్రులైనటువంటి విజ్ఞులైనటువంటి వోటర్లను ప్రతి ఒక్కరి దగ్గరికి వెళ్లి అభ్యర్థించారు .ఈ సందర్భంగా నులుకుర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాంగానే మొదట డీఎస్సీ పై చంద్రబాబు నాయుడు సంతకం చేశారని అలాగే గుంతలు లేకుండా రాష్ట్రంలోని రోడ్లన్నీ పూడ్చారని పెన్షన్లు పెంచారని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలియజేశారు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము నిరుద్యోగులకు న్యాయం చేస్తుందని డీఎస్సీ కాకుండా రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తీసుకు వస్తున్నట్టు అలాగే త్వరలో అనేక మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నటువంటి చంద్రబాబు నాయుడు, లోకేష్ , పవన్ కళ్యాణ్ లకి పూర్తి మద్దతును మనం ఇచ్చి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ గెలుపుకు మనమంతా కృషి చేయాలని ప్రతి ఒక్కరూ ఓటు చేసి రాజశేఖర్ ను గెలిపించాలని కోరారు కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండా వినాయక నూకరాజు వెంకటలక్ష్మి జనసేన బిజెపి తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షాని కలిసిన బిసివై పార్టీ అదినేత రామచంద్ర యాదవ్..!

సావిత్రీభాయి పూలేకు భారతరత్న ఇవ్వాలని వినతి.
ఆంధ్ర ప్రదేశ్ ప్రగతి, పాలన, రాజకీయ అంశాలపై చర్చ.
అరగంట పాటు జరిగిన భేటీలో కీలక అంశాలపై చర్చ





రామచంద్రపురం, ఫిబ్రవరి 11(శ్రీచక్ర)దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళల అభ్యున్నతికి కృషి చేసిన సావిత్రి భాయి పూలేకు ప్రతిష్టాత్మకమైన భారతరత్న అవార్డు ఇవ్వాలని భారత చైతన్య యువజన (బీసీవై )పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ కోరినట్లు రామచంద్రపురం నియోజకవర్గం తెలియజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని, గత ప్రభుత్వ అవినీతి కుంభకోణాలు, అక్రమ కేసుల వ్యవహారాన్ని వెలికి తీయాలని ఆయన కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాను కోరారనితెలిపారు. ఢిల్లీలోని అమిత్ షా నివాసంలో ఆయనను తమ పార్టీ అదానేత రామచంద్ర యాదవ్ కలిసిభేటీఅయినట్ల చెప్పారు.దాదాపు అరగంట పాటు జరిగిన ఈ భేటీలో రాష్ట్ర రాజకీయ అంశాలు తోపాటు గత ప్రభుత్వ హయాంలో జరిగిన నిర్వాకాలు, ప్రస్తుత సమస్యలు, ఇలా పలు అంశాలపై చర్చించినట్లు పేర్కొన్నారు. అమిత్ షాని కలిసి తమ నేత రామచంద్ర యాదవ్ ముందుగా ఢిల్లీ ఎన్నికల గెలుపుపై శు భాకాంక్షల తెలియజేసి "సావిత్రీభాయి పూలేకు భారతరత్న అవార్డు ఇవ్వాలని వినతి పత్రం అందించారని తెలిపారు.అలాగే తమ నేత రామచంద్ర యాదవ్ కోరికి మేరకు త్వరలో సావిత్రి భాయి పూలేకు భారతరత్న అవార్డు ప్రకటించాలని ఈసందర్భంగా రామచంద్రపురం నియోజకవర్గ భారత చేతన యువజన పార్టీ ఇంచార్జి బర్ల శ్రీనివాస్ యాదవ్ ఆకాంక్షించారు.

## పెనుమళ్లలో పందెం రాయుళ్లు అరెస్టు

3500, నగదు రెండు పుంజులు కత్తులు రెండు స్వాదీనం
నలుగురు వ్యక్తులుపై కేసునమోదు



కాజులూరు, ఫిబ్రవరి 11(శ్రీచక్ర)గొల్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై ఎం. మోహన్ కుమార్ ఆధ్వర్యంలో తన సిబ్బందితో కోడిపందాలు శిబిరంపై మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ మేరకు కాజులూరు మండలం పెనుమళ్ళ గ్రామంలో కోడిపందాలు ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్ ఐ ఎం.మోహన్ కుమార్ పెనుమళ్ల గ్రామంలో తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు ఈ దాడుల్లో నలుగురు గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని వారివద్ద నుంచి 3,500 రూపాయలు నగదు తోపాటు 2 కోడిపుంజులు, 2 కోడికత్తులు స్వాదీనం చేసుకున్నారు.ఈమేరకు వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై మోహన్ కుమార్ తెలిపారు. ఈ దాడుల్లో గొల్లపాలెం పోలీస్టేషన్ కు చెందిన సిబ్బంది శేఖర్, మూర్తి, రమణ, హెచ్ జి లు శేషు, వీరబాబు లు పాల్గొన్నారు.



## ప్రతి రైతు విశిష్ట సంఖ్య ను పొందాలి.- జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ జడ్. వెంకటేశ్వరా రావు

వీరవాసరం ఫిబ్రవరి 11 శ్రీ చక్ర.ప్రతి రైతు విశిష్ట సంఖ్య ను పొందాలని తద్వారా ప్రభుత్వ పథకాలు పొందవచ్చునని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ జడ్. వెంకటేశ్వరా రావు పేర్కొన్నారు. మంగళవారం వీరవాసరం మండలం నందమూరుగరువు రైతుసేవ కేంద్రం లో రైతులతో సమావేశం నిర్వహించారు. . ఈ ప్రక్రియ ఫార్మర్ రిజిస్ట్రీ అనే వెబ్సైటు లో చేయటం జరుగుతుందని రైతులు తమ దగ్గరలోని రైతుసేవ కేంద్రానికి ఆధార్ కార్డు మరియు లింక్ అయినా ఫోన్ ను తీసుకుని వెళ్ళాలి అని సూచించారు.

# తెలుగు వారి గుండెల్లో ఘంటసాలకు శాశ్వత స్థానం :మాజీ ఎంపీ టీజీ వెంకటేష్





కర్నూలు, ఫిబ్రవరి 11(శ్రీచక్ర): గత మూడు రోజుల నుంచి జరుగుతున్న ఆరాధన ఉత్సవాలు మంగళవారం రాత్రితో ముగిశాయి మంగళవారం రాత్రి హైదరాబాద్ నుంచి కళాకారులతో సంగీత విభాగం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఘంటసాల తన గానంతో పాటలతో తెలుగువారి మనసును దోచుకున్నాడు అని తెలిపారు. ఇప్పటికీప్రతిపల్లెలోఆయన పాటలు మారుమోగుతుంటాయ న్నారు మూడు రోజుల నుంచి వివిధ ప్రాంతాల నుంచి గాయకులు వచ్చి గంటసాలనుగుర్తుచేసుకుంటూ పాటలు పాడుతూ ప్రేక్షకులను అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్త బీవీ రెడ్డి మాట్లాడుతూ ఘంటసాల పాడిన పాటలు ఇప్పటికీ మర్చిపోలేమ న్నారు. రవీంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ జి పుల్లయ్య మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొంటాం నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల గాన కళా సమితి సంయుక్త నిర్వహణలో జరిగింది. ఈ సందర్భంగా శ్వాణికుమారి,వీరలక్ష్మి,పిరవీందర్, డాక్టర్ వి ఎస్ మూర్తి, డాక్టర్ సతీష్, కెవి రావు నిర్వహణలో వివిధ సినిమాల నుంచి ఘంటసాల ఆలపించిన పాటలను ఆలపించారు. ఘంటసాల పాటలు నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లు మాజీ ఎమ్మెల్యే ఐజయ్య, ఆర్జా రామకృష్ణ, కేజీ గంగాధర్ రెడ్డి, డి.ఎస్.పి సుధాకర్ రెడ్డి, మహబూబ్ భాష, త్రీటౌన్ సిఐ శేషయ్య తదితరులు పాల్గొన్నారు. మూడు రోజులపాటు సహకరించిన అందరికీ పత్తి ఓబులయ్య కృతజ్ఞతలు తెలిపారు. కళాక్షేత్రం సభ్యులు ఇనాయతుల్లా, సివిరెడ్డి, గురుమూర్తి, బాలవేంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, యాగంటేశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

# రోజాకు చెక్ పెట్టడానికి పెద్దిరెడ్డి స్కెచ్

తిరుపతి, ఫిబ్రవరి 11(శ్రీచక్ర) ,వైఎస్ఆర్‌సీపీ పరిస్థితిని మళ్లీ గాడిన పెట్టేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా చేరికల్ని ప్రోత్సహిస్తున్నారు. ఇటీవలే శైలజానాథ్ ను చేర్చుకున్న ఆయన ఉండవల్లి అరుణ్ కుమార్ తో పాటు పలువురు కాంగ్రెస్ సీనియర్లను ఆహ్వానించినట్లుగా ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో ఖాళీగా ఉన్న ఇతర నేతల్ని కూడా చేర్చుకునే ఆలోచనలు చేస్తున్నారు. నగరి నియోజకవర్గంలో తాజాగా మాజీ మంత్రి గాలి ముద్దుకృష్ణమనాయుడు కుమారుడు గాలి జగదీష్ ను పార్టీలో చేర్చుకోవాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. రెండు రోజుల్లో ఆయనకు పార్టీ కండువా కప్పే అవకాశం ఉంది. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న గాలి భాను ప్రకాష్ .. ముద్దుకృష్ణమనాయుడు మొదటి కుమారుడు. ఆయన రెండో కుమారుడు జగదీష్. ఆయన కూడా నగరి నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని అనుకుని చాలా కాలంగా ప్రయత్నిస్తున్నారు. గాలి జగదీష్ కు.. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న ఆయన సోదరుడు గాలి భానుప్రకాష్ కు సరిపడటం లేదు. తండ్రి చనిపోయాక ఎవరి దారి వారిదయింది. ఓ సందర్భంలో ఇద్దరూ టీడీపీ టిక్కెట్ కోసం పోటీ పడ్డారు. కానీ చంద్రబాబు భాను ప్రకాష్ వైపే మొగ్గారు. తల్లి మద్దతు జగదీష్ కే ఉంది. అయితే జగదీష్ మామ కర్ణాటకకు చెందిన ఓ రాజకీయ నేత. ఆయన సాయంతో ఇప్పుడు వైసీపీలో టిక్కెట్ హామీతో చేరేందుకు సిద్ధమయ్యారన్న ప్రచారం నగరిలో జరుగుతోంది. అయితే నగరి నియోజకవర్గంలో కీలక నేతగా రోజా ఉన్నారు. అక్కడ్నుంచి రెండు సార్లు గెలిచారు. మంత్రిగా చేశారు. గత ఎన్నికల్లో ఓడిపోయారు. ఇటీవల మళ్లీ తన నియోజకవర్గంలో యాక్టివ్ గా తిరుగుతున్నారు. ఇలాంటి సమయంలో ఆమెకు పోటీగా మరో నేతను చేర్చుకుంటే రోజా మనస్తాపానికి గురయ్యే అవకాశం ఉంది. గాలి జగదీష్ చేరిక అంశంపై రోజాకు సమాచారం ఇవ్వలేదు కానీ.. విషయం మాత్రం ఆమెకు తెలిసిందని అంటున్నారు. జగదీష్ ను చేర్చుకోవద్దని పార్టీ హైకమాండ్ కు ఆమె చెప్పినట్లుగా వైసీపీ వర్గాలు ప్రచారం చేస్తున్నాయి. జగన్ మాత్రం ఇప్పుడు నియోజకవర్గాల్లో సామ్రాజ్యాలేమీ లేవని.. పార్టీ బలోపేతం కోసం కలసి వచ్చే నేతలందర్నీ చేర్చుకుంటామని చెబుతున్నారు. అందరూ కలిసి పార్టీని బలోపేతం చేస్తే ఎన్నికలప్పుడు టిక్కెట్ల గురించి ఆలోచిద్దామని అంటున్నట్లుగా చెబుతున్నారు. గాలి జగదీష్ ను చేర్చుకోవడం వెనుక మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఉన్నారని అనుకుంటున్నారు. పెద్దిరెడ్డిని జిల్లా అధ్యక్షుడిగా నియమించిన తర్వాత ఆయనను తప్పించారు. పెద్దిరెడ్డి అనుచరులుగా ఉన్న నగరి కీలక నేతల్ని సస్పెండ్ చేశారు. నగరి నియోజకవర్గంలో గాలి ముద్దుకృష్ణమనాయుడు తెలుగు దేశం పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్నారు. 2014 ఎన్నికల్లో ఆయన ఓడిపోగా.. ఎమ్మెల్సీ పదవి దక్కింది. అయితే ఆయన అకాల మరణం తర్వాత అక్కడ పరిస్థితులు మారిపోయాయి.. ఎమ్మెల్సీ సీటు కోసం ఇద్దరు కుమారులు (భాను ప్రకాష్, జగదీష్ ప్రకాష్)లు పోటీపడ్డారు. రాజకీయవారసత్వంపై ఇద్దరి మధ్య కొద్దిరోజులు వార్ నడిచింది.. చివరికి ముద్దుకృష్ణమనాయుడు సతీమణి సరస్వతికి ఎమ్మెల్సీగా అవకాశం దక్కింది. ఆ తర్వాత ఇద్దరు కుమారుల మధ్య విభేదాలు అలాగే కొనసాగాయి.. ఇద్దరు నగరి టీడీపీ ఇంఛార్జ్ పదవిని ఆశించారు. కానీ భాను ప్రకాష్‌కు ఇంఛార్జ్ పదవి దక్కడంతో జగదీష్ సొంతంగా నియోజకవర్గంలో కార్యక్రమాలు చేపట్టారు. ఈ క్రమంలో 2019 ఎన్నికల్లోల భాను ప్రకాష్‌కు టీడీపీ టికెట్ కేటాయించింది.. ఆయన ఎన్నికల్లో ఓడిపోయారు. దీంతో జగదీష్ తనకు మళ్లీ అవకాశం వస్తుందని భావించారు.. నియోజకవర్గంలో యాక్టివ్ అయ్యారు. భాను ప్రకాష్, జగదీష్‌లు టికెట్ కోసం పోటీపడ్డారు.. 2024 ఎన్నికల సమయంలో కూడా టీడీపీ భాను ప్రకాష్‌కు సీటు కేటాయించగా రోజాపై విజయం సాధించారు. జగదీష్ నగరిలో ఆయన పని ఆయన చేసుకుంటున్నారు. అయితే ఇప్పుడు జగదీష్ వైఎస్సార్‌సీపీలో చేరబోతున్నారని ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే నగరిలో అన్నదమ్ముల సవాల్ అన్న రేంజ్‌లో రాజకీయాలు నడుస్తాయి.. అలాగే మాజీ మంత్రి రోజా జగదీష్‌తో కలిసి రాజకీయాలు చేస్తారా అన్నది చూడాలి. అయితే జగదీష్ మామకు కూడా రాజకీయ నేపథ్యం ఉందంట.. ఆయన కర్ణాటకలో మంత్రి కూడా పనిచేసినట్లు తెలుస్తోంది. దాంతో నగరిలో అంతా సద్దుమణిగిపోయిందని అనుకున్నారు కానీ.. అలాంటి పరిస్థితి లేదని.. తాజా పరిణామాలు నిరూపిస్తున్నాయి. గాలి జగదీష్ ను వైసీపీలో చేర్చుకుంటే రోజా ఎలా స్పందిస్తారన్నది ఇప్పుడు ఆ పార్టీలో హాట్ టాపిక్ గా మారింది.

# సీఐడీతో ఆర్జీవీ గేమ్స్

ఒంగోలు, ఫిబ్రవరి 11,(శ్రీచక్ర) ఏపీసీఐడీ పోలీసుల విచారణకు ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ డుమ్మా కొట్టారు. ఆయన కమ్మ రాజ్యంలో కడప రెడ్లు అనే సినిమా తీశారు. ఆ సినిమా న్యాయపరమైన చిక్కుల్లో ఇరుక్కోవడంతో ఆయన ఆ సినిమా పేరు మార్చారు. అమ్మ రాజ్యంలో కడప బిడ్డలు అని మార్చారు. అయితే ఈ సినిమా ఆడలేదు. తర్వాత యూట్యూబ్ లో విడుదల చేశారు. అయితే కోర్టు అభ్యంతరం తెలిపిన టైటిల్ ను అలాగే వాడారు. అది తమ మనోభావాలను దెబ్బతీసిందని టీడీపీ యు?త్ వింగ్ కు చెందిన వారు సీఐడీకి ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసిన సీఐడీ పోలీసులు ఇటీవల ఒంగోలు పోలీస్ స్టేషన్ లో విచారణకు హాజరైనప్పుడు నోటీసులు ఇచ్చారు. పదో తేదీన హాజరు కావాలన్నారు. అయితే హాజరు కాలేదు. రామ్ గోపాల్ వర్మ విచిత్రమైన కారణాన్ని పోలీసులకు పంపారు. తాను తీసిన శారీ అనే సినిమా ప్రమోషన్లలో చాలా బిజీగా ఉంటానని చెప్పుకొచ్చారు. అయితే ఆ సినిమా గురించి ఆయన చాలా కాలంగా చెబుతున్నారు. ఎప్పుడు ఎలాంటి ప్రమోషన్లు చేస్తారో కానీ.. ఎనిమిది వారాల తర్వాత మాత్రం అందుబాటులో ఉంటానని చెప్పుకొచ్చారు. నిజానికి ఆర్జీవీ సాక్షి కాదు. తన చాయిస్ ప్రకారం డేట్స్ ఇవ్వడానికి. ఆయన నిందితుడు. పోలీసులు చెప్పినప్పుడు విచారణకు రాకపోతే అరెస్టు చేసే అవకాశాలు ఉంటాయి. పోలీసుల విచారణకు సహకరించకపోతే ఏం జరుగుతుందో ఆయనకు తెలిసేలా చేయడానికి సీఐడీ పోలీసులు సిద్ధంగానే ఉన్నారన్న ప్రాచారం జరుగుతోంది. ప్రొసీజర్ ప్రకారం మరోసారి నోటీసులు జారీ చేయనున్నట్లుగా చెబుతున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆయన కూటమి నేతలపై అసభ్య పోస్టులు పెట్టారు. ఎన్నో మాటలన్నారు. అదే సమయంలో తాను తీసిన వ్యూహం, శపథం అనే సినిమాలను ఏపీ ఫైబర్ నెట్ కు అమ్మారు. గట్టిగా రెండు వేల వ్యూస్ రాకపోయినా రూ. రెండు కోట్ల వరకూ వసూలు చేశారు. దీనిపై ఏపీ ఫైబర్ నెట్ ఇప్పటికే ఆయనకు నోటీసులు జారీ చేసింది. తన వద్ద డబ్బు లేదని ఆయన సమాచారం ఇచ్చారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏపీ ఫైబర్ నెట్ ప్రకటించింది. ఇలాంటి సమయంలో విచారణకు సహకరించకుండా ఆర్జీవీ వారాలకు వారాలు గడువు కావాలని కోరుతున్నారు. సోషల్ మీడియా కేసుల్లో మాత్రమే ఆర్జీవీకి ముందస్తు బెయిల్ ఇచ్చారు. దర్యాప్తునకు సహకరించాలని హైకోర్టు ఆదేశిచింది. ఇతర కేసుల్లో మాత్రం ఆయనకు ముందస్తు బెయిల్ రాలేదు. ఇటీవల ఓ చెక్ బౌన్స్ కేసులో ఆయనకు ముంబై కోర్టు మూడు నెలల జైలు శిక్ష విధించింది. ఏపీలో రాజకీయాల్లో ఆయన జోక్యం చేసుకోవడం పెను సమస్యగా మారింది. పాత సినిమాలన్నీ వదిలేస్తానని కొత్తగా సిండికేట్ అనే సినిమా తీస్తానని ఆయన అంటున్నారు.

# కల్తీ నెయ్యి వ్యవహారంలో విస్తుపోయే వాస్తవాలు

తిరుమల, ఫిబ్రవరి 11,(శ్రీచక్ర) తిరుమల లడ్డూ వ్యవహారంపై సీబీఐ ఆధ్వర్యంలో సిట్ బృందం విచారణ వేగం చేసింది. ఇప్పటికే ఈ కేసులో నలుగురిని అరెస్టు చేశారు. నిందితుల రిమాండ్ రిపోర్టులో సిట్ కీలక అంశాలను ప్రస్తావించింది. నిన్న అరెస్టైన నలుగురిని ఈ కేసులో ఏ-2 నుంచి ఏ-5గా చేర్చారు. అలాగే నెయ్యి సరఫరాదారుల్లో ఒకరిగా ఉన్న వైష్ణవి డెయిరీ సీఈవోను ఏ-8గా పేర్కొన్నారు.కల్తీ నెయ్యి వ్యవహారం వెలుగులోకి రావడంతో నిందితులు ఆధారాలను చెరిపివేసేందుకు ఫోన్లు ధ్వంసం చేసి కొత్తవి కొన్నారని సిట్ వెల్లడించింది. విచారణలో ఫోన్లు పోయాయని తప్పుడు సమాచారం ఇచ్చారని రిమాండ్ రిపోర్టులో పేర్కొంది.ఏఆర్ డెయిరీ, వైష్ణవి డెయిరీలు అక్రమాలకు పాల్పడినట్లు సిట్ తేల్చింది. బోలేబాబా డెయిరీ తమ ఉద్యోగులను అజ్ఞాతంలోకి పంపిందని గుర్తించింది. నెయ్యి ఉత్పత్తి సామర్థ్యం లేకపోయినా ఏఆర్, వైష్ణవి డెయిరీలు టెండర్లలో పాల్గొన్నాయని రిమాండ్ రిపోర్టులో తెలిపింది. బోలేబాబా డెయిరీ నెయ్యిని తమ పేరిట టీటీడీ సరఫరా చేశారని గుర్తించింది.కమిషన్ తీసుకొని బోలేబాబా డెయిరీ నెయ్యిని టీటీడీకి సరఫరా చేశారని పేర్కొంది. కల్తీ నెయ్యి కేసులో నిందితులు విచారణకు సహకరించలేదని సిట్ తెలిపింది. ఈ కేసులో మిగతా వారి ప్రమేయంపై ఆరా తీస్తున్నామని సిట్ బృందం పేర్కొంది. మరిన్ని కీలక ఆధారాలతో త్వరలో మరికొందరిని అరెస్టు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.తిరుమలలో లడ్డూ తయారీల కోసం వినియోగించే నెయ్యిలో కల్తీకి పాల్పడిన ఘటనలో నలుగురిని సిట్ అరెస్ట్ చేసింది. గత ఏడాది దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ వ్యవహారంలో సుప్రీం కోర్టు సిట్‌ను ఏర్పాటు చేసింది. సీబీఐ జేడీ పర్యవేక్షణలో సిట్ కొద్దినెలలుగా దర్యాప్తు చేస్తోంది. ఆదివారం లడ్డూ ప్రసాదానికి వాడే నెయ్యి కల్తీ వ్యవహారంలో 4గురిని సీబీఐ దర్యాప్తు బృందం అరెస్ట్ చేసింది.భోలే బాబా డైరీకి (రూర్కీ, ఉత్తరాఖండ్) డైరెక్టర్లుగా పనిచేసిన విపిన్ జైన్, పోమిల్ జైన్, వైష్ణవి డైరీ(పూనంబాక) సీఈవో అపూర్వ వినయ్ కాంత్ చావ్డా, ఎఆర్ డైరీ(దుండిగల్) ఎండి రాజు రాజశేఖరన్ లను అరెస్టు చేశారు. క్రైం నెంబర్ 470/24లో అరెస్టు చేసి నిందితులను తిరుపతి కోర్టులో హాజరు పరిచారు. ఎఆర్ డైరీ పేరుతో నెయ్యి సరఫరా టెండర్లు దక్కించుకున్న వైష్ణవి డైరీ ప్రతినిధులు ఆ తర్వాత అక్రమాలకు పాల్పడ్డారు.ఏఆర్ డెయిరీ పేరు ముందు పెట్టి తప్పుడు డాక్యుమెంట్లు, సీళ్లు ఉపయోగించి వైష్ణవి డైరీ టెండర్ కథ నడిపించినట్టు గుర్తించారు. రూర్కీలోని భోలే బాబా దగ్గర నుంచి నెయ్యి తెప్పించినట్లు వైష్ణవి డెయిరీ దొంగ రికార్డులు సృష్టించింది. భోలే బాబా డైరీకి ఇంత మొత్తంలో నెయ్యి సరఫరా సామర్థం లేదని విచారణలో గుర్తించారు. మూడు డెయిరీలకు చెందిన నలుగురు అరెస్టు చేశారు.రూర్కీలో ఉన్న బోలేబాబా ఆర్గానిక్ డెయిరీ డైరెక్టర్లు విపిన్ జైన్(45 జిల్లా పెళ్లకూరు మండలం పెనుమాకలో ఉన్న వైష్ణవి డెయిరీ స్పెషాలిటీస్ లిమిటెడ్ సీఈవో అపూర్వ వినయ్‌కాంత్ చావ్డా (47), తమిళనాడులోని దిండిగల్‌లో ఉన్న ఏఆర్ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ రాజు రాజశేఖరన్(69)లను అరెస్టు చేశారు.



# సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన - ఆత్మహత్యల నివారణ



భైంసా, ఫిబ్రవరి 11 (శ్రీచక్ర): సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు భైంసా పట్టణంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కల్యాణపండపం నందు మాధక ద్రవ్యాల నిర్ములన ఆత్మహత్యల నివారణ అనే అంశముపై నిర్వహించిన అవగాహన సదస్సు లో విద్యార్థులను ఉద్దేశించి ముఖ్య అతిథి డాక్టర్ దామోదర రెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా డాక్టర్ నాగేష్, డాక్టర్ రామకృష్ణ గౌడ్ పాల్గొని మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పందరి విద్యార్థులతో గంజాయి, గుట్కా, బీడీ, సిగరెట్, గుట్కా, ఆల్కహాల్ వంటి మత్తు పదార్థాల వల్ల కాలేయం, ఊపిరితిత్తులు, జీర్ణ వ్యవస్థ, కిడ్నీలు చెడిపోయి అనారోగ్యానికి గురికావాల్సి వస్తుందని, ఆర్థికంగా, శారీరకంగా మానసికంగా, సమాజంలో గుర్తింపు తగ్గుతుందని తెలియజేశారు. భాగంగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా వైస్ చైర్మన్ లక్ష్మణరావు పటేల్, జిల్లా డైరెక్టర్ ఠాకూర్ దత్తు సింగ్, డా. రామకృష్ణ గౌడ్, వాడేకర్ లక్ష్మణ్, సిందే ప్రేమనంద్, సట్ల పోతన్న, మారుతీ పటేల్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు దాదాపు 800 వందల మంది విద్యార్థులు,పలు మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు

# గుండె పోటుకు అందించే ఇంజక్షన్ ను సకాలంలో సద్వినియోగం చేసుకోవాలి"

**టెంక్టిప్లస్ "అనే ఇంజక్షన్ ఉచితంగా కోట ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులోకి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లు రూప,రాజశేఖర్,మాధురి లు వెల్లడి**





కోట ఫిబ్రవరి 11 (శ్రీచక్ర): గుండెపోటు వ్యాధి లక్షణాలు ఉన్న వారికి ఒక గంటలోపు ఇంజక్షన్ ను అందించి గుండెపోటు బారిన పడకుండా నివారణ చేయడానికి కోట ప్రభుత్వ ఆసుపత్రిలో టెంక్టిప్లస్ అనే ఇంజక్షన్ అందుబాటులో ఉందని కోట ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రూప,డాక్టర్ రాజశేఖర్,డాక్టర్ మాధురి లు తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం కోట మండలంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కోట,వాకాడు,చిట్టమూరు మండలాల నుండి వచ్చిన రోగులకు గుండెపోటు నివారణకు నూతనంగా ఇంజక్షన్ అందుబాటులోకి వచ్చిన విషయమై వాటి యొక్క విధి,విధానాలను గూర్చి వివరించి అవగాహన కల్పించారు.అయితే ఆ ఇంజక్షన్ పేరు టెంక్టిప్లస్ అని పిలవబడుతుందన్నారు.అయితే ఆ ఇంజక్షన్ ఖర్చు 45 వేల రూపాయలు ఉంటుందని,కానీ గుండె వ్యాధితో బాధపడే వారికి కోట ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు.ప్రస్తుతం మన రాష్ట్రంలో ప్రభుత్వం ఈ అవకాశాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు.ఎవరికైనా ఆకస్మికంగా గుండెపోటు అనిపించినప్పుడు కొన్ని లక్షణాలు అనగా చాతినొప్పి ఎడమవైపు భుజం లాగుట,ఆయాసం,గుండె దడ,స్పృహ కోల్పోవడం పై లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా తక్షణమే 108కి సమాచారం ఇవ్వాలన్నారు.అంతేకాకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వెంటనే రోగి ప్రాణాలు కాపాడుకోవచ్చని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రూప,డాక్టర్ రాజశేఖర్,డాక్టర్ మాధురీలు పేర్కొన్నారు. అన్ని సర్వజన ఆస్పత్రిలలో ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా గుర్తింపు పొందిన ఆసుపత్రులలో యాంజియో ప్లాస్టిక్ బైపాస్ సర్జరీలు అందుబాటులో ఉచితంగా ఉన్నాయని వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

# స్పోర్ట్స్ న్యూస్

## దొరికిందే ఛాన్స్.. బీసీసీఐని ఏకిపారేస్తోన్న పాక్ క్రికెట్ ఫ్యాన్స్



పాకిస్థాన్ – భారత్ వైర్యం ఇప్పటిది కాదు. ఎన్నో దశాబ్దాల నుంచి కొనసాగుతూనే ఉంది. ఏ విషయంలోనైనా అవకాశం కుదిరినప్పుడల్లా మనోళ్లు వారితో, వారు మనోళ్లతో పోటీ పడుతూ గొడవపడుతూనే ఉంటారు. ముఖ్యంగా దాయాది దేశమైతే అవకాశం కోసం కాపుకాచి మరీ చురకలంటించేందుకు ప్రయత్నిస్తుంటుంది. అలా తాజాగా క్రికెట్ విషయానికొస్తే.. పాకిస్థాన్ అభిమానులు దొరికిందే అవకాశం అంటూ బీసీసీఐపై గ్యాప్ లేకుండా సెటైర్లు వేస్తూ రెచ్చిపోయారు. ఇంతకీ అసలేం జరిగిందంటే?టీమిండియా – ఇంగ్లాండ్ మధ్య కటక్ వేదికగా జరిగిన రెండో వన్డేలో ఫ్లడ్ లైట్లు మొరాయించడం వల్ల కాసేపు ఆట నిలిచిపోయిన సంగతి తెలిసిందే. అయితే స్టేడియం సిబ్బంది తక్షణమే స్పందించడంతో ఫ్లడ్ లైట్స్ సమస్య తీరి మ్యాచ్ కొనసాగింది. ఈ సంఘటన జరిగిన ఒక్క రోజు ముందే.. పాకిస్థాన్ గడాఫీ వేదిక జరిగిన మ్యాచ్ లో న్యూజిలాండ్ ప్లేయర్ రచిన్ రవీంద్ర.. బంతి తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. పైగా త్వరలో ప్రారంభం కానున్న ఛాంపియన్స్ ట్రోఫీకి వేదిక కూడా ఇదే.ఈ గాయం.. నాసిరకమైన ఫ్లడ్ లైట్ల కారణంగా, సరిగ్గా కనిపించక జరిగిందని భారత క్రికెట్ అభిమానులు తీవ్రంగా ఆరోపించారు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఏర్పాటు చేసిన స్టేడియంలో ఆటగాళ్ల భద్రత విషయమై పీసీబీ సరిగ్గా ఏర్పాట్లు చేయలేదని ఏకిపారేశారు. ఏర్పాట్లు చేయలేకపోతే ఛాంపియన్స్ ట్రోఫీ వేదికను దుబాయ్‌కు మార్చేయాలని డిమాండ్ చేశారు.అలా భారత క్రికెట్ ఫ్యాన్స్ ఫ్లడ్ లైట్ల విషయంలో విమర్శించిన అనంతరం.. కటక్ స్టేడియంలో ఫ్లడలైట్ల సమస్య ఏర్పడింది. దీంతో దొరికిందే అవకాశం అన్నట్టుగా పాక్ క్రికెట్ అభిమానులు బీసీసీఐపై రెచ్చిపోతున్నారు. మీకు అవసరమైతే పాకిస్థాన్ లేదా చైనా ఫ్లడ్ లైట్స్ ను సరఫరా చేస్తుంది.. అంటూ విమర్శలు చేస్తున్నారు. మమ్మల్ని నిందించే ముందు మీ సంగతి చూసుకోండి అని అంటున్నారు.

## కేఎల్ రాహుల్ ఔట్, పంత్ ఇన్.. తుది జట్టులో మార్పులివే!

తొలి రెండు మ్యాచుల్లో గెలిచి జోష్ మీదున్న టీమిండియా.. ఇప్పుడు మూడో వన్డేలోనూ గెలిచి సిరీస్ ను క్లీన్ స్వీప్ చేయాలని పట్టుదలతో ఉంది. అయితే ఈ మ్యాచ్ కోసం తుది జట్టులో పలు మార్పులు చేయనుంది. బెంచ్ బలాన్ని పరీక్షించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.ఇప్పటికే ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌ను 4-1 తేడాతో సొంతం చేసుకుంది టీమిండియా. ఇక ఇప్పుడు వన్డే సిరీస్ లోనూ గెలిచి.. ఆత్మవిశ్వాసంతో ఛాంపియన్స్ బరిలోకి దిగాలనుకుంటోంది. అయితే అహ్మదాబాద్ వేదికగా జరగనున్న ఈ మూడో వన్డేలో పలు మార్పులో బరిలోకి దిగనున్నట్లు తెలిసింది. మూడో వన్డే కోసం వికెట్ కీపర్ రిషభ్ పంత్, ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్, ఫాస్ట్ బౌలర్ అర్షదీప్ సింగ్ కు అవకాశం ఇవ్వనున్నట్లు సమాచారం. ఇప్పటి వరకు ఈ సిరీస్ లో ఆడని ఈ ముగ్గురు.. మూడో వన్డే తుది జట్టులో ఉంటారని క్రికెట్ వర్గాలు అంటున్నాయి. వికెట్‌కీపర్ కేఎల్ రాహుల్ ప్లేస్ లో పంత్, షమి స్థానంలో అర్షదీప్ ఆడొచ్చు.మొదటి వన్డేలో ఆడిన స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ కూడా ఈ మూడో వన్డేలో ఆడొచ్చు. తొలి రెండు మ్యాచ్‌ల్లో ఆడిన అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా స్థానాల్లో కుల్దీప్ యాదవ్, సుందర్‌ను



తీసుకునే అవకాశం ఉంది. యశస్వి జైశ్వాల్ మళ్లీ బెంచ్ కే పరిమితం అవ్వొచ్చని సమాచారం.రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, విరాట్ కోహ్లీ, హార్దిక్ పాండ్య, రిషభ్ పంత్ (వికెట్‌కీపర్), హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్, అర్షదీప్ సింగ్, కుల్‌దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి.

## 'నన్ను ఎవడ్రా ఆపేది.. టీమిండియాలో చోటు దక్కించుకుంటా!': రోహిత్ శర్మ ఫ్రెండ్

టీమిండియాలో తాను తిరిగి స్థానం దక్కించుకుంటానని ఆశాభావం వ్యక్తం చేశాడు 33ఏళ్ల సీమ్ బౌలింగ్ ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్. ప్రస్తుతం దేశవాళీ క్రికెట్ లో ఫుల్ ఫామ్ లో ఉన్న అతడు... భారత జట్టులో చోటు దక్కించుకునే విషయంపై ఇప్పటికీ తాను పోటీలోనే ఉన్నట్లు తెలిపాడు. తాజాగా హరియాణాతో జరిగిన రంజీ క్వార్టర్ ఫైనల్ లో 18.5 ఓవర్లలో 58 పరుగులిచ్చి వికెట్లు తీసి ప్రత్యర్థి జట్టును దెబ్బతీశాడు. ఈ నేపథ్యంలో అతడు తన ఫామ్ తో పాటు టీమిండియాలో చోటు గురించి మాట్లాడాడు.''టీమిండియాలో చోటు దక్కకపోతే బాధ, నిరాశ కలగడం ఏ క్రికెటర్ కైనా సహజమే. క్రికెట్ ఆడకుండా ఇంట్లోనే కూర్చుంటే ఆలోచనలు ఎక్కువైపోతాయి. నేను ఒక్కసారి మైదానంలోకి దిగితే నా దృష్టంతా ఆటపైనే ఉంటుంది. క్లబ్, ఐపీఎల్, రంజీ, భారత జట్టు.. ఎందులో అయినా బెస్ట్ పెర్ఫామెన్స్ ఇవ్వాలనే ఆశిస్తాను. మరో ఆలోచన ఉండదు" అని చెప్పుకొచ్చాడు.టీమిండియాలో చోటు కోసం తాను పోటీలోనే ఉన్నానని అన్నాడు శార్దూల్. జూన్ – జులైలో ఉండబోయే ఇంగ్లాండ్ టూర్ తో భారత జట్టులోకి పునరాగమనం చేస్తానని ఆశాభావం వ్యక్తం చేశాడు. టీమిండియాలో స్థానం సంపాదించడమే తన దృష్టి అని, అదే ఎప్పుడూ తన లక్ష్యమని అన్నాడు.

ఐదో టాప్ స్కోరర్ గా...

ప్రస్తుతం దేశవాళీలో అడుతోన్న అతడు.. గత 9 ఇన్నింగ్స్‌ల్లో 44 సగటుతో 396 పరుగులు చేసి.. ముంబయి జట్టులో ఐదో టాప్ స్కోరర్‌గా కొనసాగుతున్నాడు. ఇందులో ఓ శతకం, మూడు అర్ధ శతకాలు ఉన్నాయి. బంతితోనూ 32 వికెట్లు తీశాడు. టీమిండియా తరఫున 11 టెస్టులు, 47 వన్డేలు, 25 టీ20 మ్యాచ్‌లకు ప్రాతినిధ్యం వహించాడు. కాగా, శార్దూల్ ఠాకూర్ ప్రాతినిధ్యం వహిస్తోన్న ముంబయి రంజీ జట్టులో రోహిత్ శర్మ కూడా ఉన్నాడు. వీరిద్దరు బయట కూడా మంచి సన్నిహితులే.



## ఆ బౌలర్ కు బదులు కుల్దీప్‌నే ఆడించాలి: రైనా



న్యూఢిల్లీ: రానున్న ఛాంపియన్స్ ట్రోఫీలో కుల్దీప్ యాదవ్ సేవలను ఉపయోగించుకోవాలని భారత మాజీ క్రికెటర్ సురేశ్ రైనా సూచించాడు. వరుణ్ చక్రవర్తితో పోల్చితే వన్డే ఫార్మాట్‌లో కుల్దీపే మెరుగైన బౌలర్ అనడంలో ఎలాంటి సందేహం లేదన్నాడు. కుల్దీప్‌ను తుది జట్టులో చోటు కల్పించాల్సిందేనని పేర్కొన్నాడు. టి20 ఫార్మాట్‌లో వరుణ్ చక్రవర్తి తిరిగు లేని బౌలర్ అన్నాడు. అయితే వన్డేలకు అతని బౌలింగ్ సరిపోదన్నాడు. అతనితో పోల్చితే కుల్దీప్ వన్డేల్లో చాలా బెటర్ అని అభిప్రాయపడ్డాడు. 2019 వన్డే ప్రపంచకప్‌లో కుల్దీప్ మెరుగైన బౌలింగ్‌తో అలరించిన విషయాన్ని రైనా గుర్తు చేశాడు. త్వరలో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీలో వరుణ్ కంటే కుల్దీప్‌ను ఆడిస్తేనే టీమిండియాకు ప్రయోజనంగా ఉంటుందని రైనా పేర్కొన్నాడు.

## ఆర్సీబీ లో ఈ బ్యూటీఫుల్ లేడీస్ డౌటే!



మరో మూడు రోజుల్లో మహిళల ప్రీమియర్ లీగ్ ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 14 నుంచి ఈ సీజన్ మొదలు కానుంది. డిఫెండింగ్ ఛాంపియన్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు – గుజరాత్ టైటాన్స్ తో ఓపెనింగ్ మ్యాచ్ లో తలపడనున్నాయి. అయితే ఈ సారి ఆర్సీబీలో కొంతమంది స్టార్ ప్లేయర్స్ గాయాలబారిన పడటం కాస్త ఆందోళన కలిగించే విషయమే.ఇప్పటికే సోఫీ డివైన్ వ్యక్తిగత కారణాలతో ఆటకు కాస్త బ్రేక్ తీసుకుంది. స్పిన్నర్ సోఫీ మోలినెక్స్ గాయం కారణంగా అందుబాటులో ఉండట్లేదు. కేట్ క్రాస్ కూడా గాయం కారణంగా తప్పుకుంది. ఇక రీసెంట్ గా యాషెస్ సిరీస్ లో గాయపడి కోలుకున్న ఆల్ రౌండర్ ఎల్లిసె పెర్రీ మళ్లీ జట్టుతో కలిసింది. కానీ ఆమె ఇంకా పూర్తిగా ఫిట్ నెస్ సాధించినట్లు కనిపించట్లేదు. దీంతో మోలినెక్స్ స్థానంలో చార్లీ డీన్(ఇంగ్లాండ్), డివైన్, క్రాస్ స్థానంలో హీథర్ గ్రహమ్, కిమ్ గర్త్ ను తీసుకొచ్చారు.అయితే గాయపడిన ఆటగాళ్ల స్థానంలో మిగతా ప్లేయర్స్ తో భర్తీ చేసి, పేపర్ మీద బలంగా కనిపిస్తోన్న ఆర్సీబీలో.. కొంతమంది ప్లేయర్స్ ఫామ్ లో లేకపోవడం కూడా కలవరపెడుతోంది. ఇంతకీ వారెవరంటే?

1.ఎల్లిస్ పెర్రీ

ఆర్సీబీ 2024 సీజన్ విజయంలో కీలకంగా వ్యవహరించన ఆస్ట్రేలియన్ ఆల్ రౌండర్ ఎల్లిస్ పెర్రి.. ప్రస్తుతం అంతగా ఫామ్ లో కనిపించట్లేదు. రీసెంట్ గా యాషెస్ సిరీస్ లో మూడు వన్డేలో కేవలం 76 పరుగులే చేసింది.అందులో ఓ హాఫ్ సెంచరీ ఉంది. మూడు టీ20ల్లో అయితే కేవలం 21 పరుగులే చేసింది. ఒక టెస్ట్ లో ఒక ఇన్నింగ్స్ లో రెండు పరుగులే చేసింది. చూడాలి మరి గాయపడిన ఈ ఎల్లిస్ పెర్రీ.. పూర్తి స్థాయి ఫిట్ నెస్ సాధించి, డబ్ల్యూపీఎల్ లో ఎలాంటి ప్రదర్శన చేస్తుందో.

2.సబ్బినేని మేఘన

2024సీజన్ లో 28 ఏళ్ల సబ్బినేని మేఘన... ఆరు ఇన్నింగ్స్ లో 168 పరుగులు చేసింది. అందులో ఓ హాఫ్ సెంచరీ ఉంది. అయితే 2022లో చివరిసారిగా అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన ఈ రైట్ హ్యాండ్ బ్యాటర్.. రీసెంట్ గా ఫామ్ కోల్పోయిది. సీనియర్స్ ఉమెన్స్ టీ20 ట్రోఫలో ఏడు ఇన్నింగ్స్ లో 11.29 యావరేజ్ తో కేవలం 79 పరుగులు మాత్రమే చేసింది. అందులో 25 తన టాప్ స్కోర్. అలానే సీనియర్ ఉమెన్స్ వన్డే ట్రోఫీలోనూ ఆమె ఏడు ఇన్నింగ్స్ లో 23.83 యావరేజ్ తో 143 పరుగులు చేసింది. అందులో 41 ఆమె అత్యధిక స్కోరు.


టీమిండియా వన్డే కెప్టెన్సీలో బిగ్ ట్విస్ట్!.. తెరపైకి ఎవరూ ఊహించని పేరు!!"టీమిండియా వన్డే కెప్టెన్సీలో బిగ్ ట్విస్ట్!.. తెరపైకి ఎవరూ ఊహించని పేరు!!"

3.డాని వ్యాట్ హోడ్జే

ఇంగ్లాండ్ బ్యాటర్ డాని వ్యాట్ హోడ్జే ఈ సీజన్ తో డబ్ల్యూపీఎల్ డెబ్యూ ఇవ్వనుంది. ఈమె 2025 యాషెస్ సిరీస్ లో పరుగులు చేయడానికి కష్టపడింది. మూడూ వన్డేల్లో 73 పరుగులు చేయగా.. మూడు టీ20ల్లో కేవలం 69 రన్స్ చేసింది. ఒక్క టెస్ట్ లో రెండు ఇన్నింగ్స్ లు కలిపి 24 పరుగులే చేసింది. అలా ప్రస్తుతం ఆమె ఫామ్ లో లేక ఇబ్బంది పడుతోంది.

## ఎవరండీ ఈ లక్కీ గర్ల్?.. ఎయిర్ పోర్టులో మహిళకు హగ్ ఇచ్చిన కోహ్లీ

టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీకి ఉన్న ఫ్యాన్ బేస్ ఎలాంటిదో ప్రతీ క్రికెట్ అభిమానికి తెలిసే ఉంటుంది. అతడు ఫామ్ లో లేనప్పటికీ.. అతడి ఆట చూసేందుకు అభిమానులు భారీ స్థాయిలో స్టేడియానికి తరలి వస్తున్నారు. అతడితో కలిసి ఫొటో దిగేందుకు, కనీసం షేక్ హ్యాండ్ అయిన ఇచ్చేందుకు ఎగబడుతున్నారు. అయితే తాజాగా




విరాట్ కోహ్లీ.. స్వయంగా ఓ మహిళ దగ్గరకు వెళ్లి హగ్ ఇచ్చాడు. ఇప్పుడీ విషయం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. దీంతో ఆమె ఎవరో తెలుసుకునేందుకు క్రికెట్ అభిమానులు తెగ ఆరాట పడుతున్నారు.ఇంగ్లాండ్‌తో మూడో వన్డే ఆడటం కోసం టీమిండియా సిద్ధం అవుతోంది. ఇందుకోసం అహ్మదాబాద్ బయలుదేరడానికి భువనేశ్వర్ ఎయిర్ పోర్ట్‌కు చేరుకుంది. అక్కడే ఎయిర్ పోర్టులో చెకింగ్ ఏరియాకు ముందు కొంత మంది అభిమానులు తమ అభిమాన క్రికెటర్లను చూసేందుకు వచ్చారు. అదే సమయంలో కోహ్లీ గుంపులో ఉన్న ఓ మహిళను చూసి నవ్వాడు. నవ్వుతూనే ఆమె దగ్గరికి వెళ్లి హత్తుకున్నాడు. అప్పుడే మిగతా వారు కూడా విరాట్ కు షేక్ హ్యాండ్ ఇచ్చేందుకు ప్రయత్నించగా.. సెక్యూరిటీ వాళ్లు కలగజేసుకొని కోహ్లీని అక్కడి నుంచి పంపించేశారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.ఈ వీడియో చూసిన నెటిజన్లు.. కోహ్లీ హగ్ ఇచ్చిన ఆ మహిళ ఎవరు?, ఆమెకే ఎందుకు హగ్ ఇచ్చాడు? అని తెగ ఆరా తీస్తున్నారు. అయితే, సదరు మహిళ కోహ్లీకి దగ్గరి బంధువు అని సమాచారం అందింది. అందుకే దగ్గరికి వెళ్లి మరీ ఆమెను హత్తుకున్నాడని తెలిసింది.

# ఖాళీ కడుపుతో ఈ నీరు తాగితే కొలెస్ట్రాల్ కరిగిపోవాల్సిందే.. ఇలా ట్రై చేస్తనే!



ధనియాలు సాధారణంగా మనందరికీ తెలిసిన ఒక సుగంధ ద్రవ్యం. వీటిని కూరల్లో వేస్తే మంచి రుచి వస్తుంది. అయితే ధనియాలలో అనేక ఔషధ గుణాలు కూడా ఉన్నాయి. వీటిల్లో ఐరన్, మెగ్నీషియం, ఫైబర్ పుష్కలం. ధనియాలను ఆహారంలోనే కాదు.. వాటిని నీటిలో నానబెట్టి ఆ నీరును తాగుతారు. ధనియాల నీరు తాగడం ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఇది ఆయుర్వేదంలో ప్రాచీన కాలం నుండి ఉపయోగించబడుతోంది. ధనియాలో ఉండే ఔషధ గుణాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. దీనిని ప్రత్యేకంగా తెల్లవారుజామున తాగడం వల్ల శరీరానికి మరిన్ని లాభాలు పొందవచ్చు. జీర్ణక్రియకు సహాయపడుతుంది: ధనియాల నీరు జీర్ణక్రియకు చాలా మంచిది. ఇది కడుపులో మంటను తగ్గిస్తుంది . అజీర్ణాన్ని నివారిస్తుంది. ధనియాలలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది, ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. శివరాత్రి నుండి లక్ష్మీదేవికి ఇష్టమైన ఈ రాశుల పంట పండుతుంది! రోగనిరోధక శక్తిని పెంచుతుంది: ధనియాలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన శరీరానికి హాని కలిగించే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. ధనియాల నీరు తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మనం తరచుగా అనారోగ్యానికి గురికాకుండా ఉంటాము. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది: ధనియాల నీరు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి చాలా మంచిది. ధనియాలు ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచడానికి సహాయపడతాయి, దీని వలన రక్తంలో చక్కెర స్థాయి నియంత్రణలో ఉంటుంది. గుండెకు మంచిది: ధనియాల నీరు గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. రక్తపోటును నియంత్రిస్తుంది. ధనియాలలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది, ఇది గుండెకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. "కళ్ళు మసకబారటం వెనుక కారణాలు ఇవే... జాగ్రత్త!" చర్మానికి మంచిది: ధనియాల నీరు చర్మానికి కూడా చాలా మంచిది. ఇది చర్మాన్ని తేమగా ఉంచడానికి సహాయపడుతుంది. మొటిమలను నివారిస్తుంది. ధనియాలలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉంటాయి, ఇవి చర్మ వ్యాధులను నివారించడానికి సహాయపడతాయి. బరువు తగ్గడానికి సహాయపడుతుంది: ధనియాల నీరు బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. ఇది జీవక్రియను పెంచుతుంది . కొవ్వును కరిగించడానికి సహాయపడుతుంది. ధనియాలలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది, ఇది కడుపు నిండినట్లు అనిపించేలా చేస్తుంది. దీని వలన మనం తక్కువ ఆహారం తీసుకుంటాము. అంతే కాకుండా ధనియాల నీరు కంటికి కూడా మంచిది. ఇది కంటి చూపును మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది జుట్టుకు కూడా మంచిది. ఇది జుట్టును బలంగా , ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. ఒత్తిడిని తగ్గించడానికి కూడా సహాయపడుతుంది. "నల్ల మిరియాలతో బరువుకు చెక్.. నమ్మలేని ఆరోగ్య ప్రయోజనాలు!" ధనియాల నీరు ఎలా తయారు చేయాలి: ధనియాల నీరు తయారు చేయడం చాలా సులభం. మీరు ఒక గ్లాసు నీటిలో ఒక చెంచా ధనియాల పొడిని కలపాలి. మీరు కావాలనుకుంటే కొంచెం తేనె కూడా కలుపుకోవచ్చు. ఈ నీటిని ఉదయం ఖాళీ కడుపుతో తాగడం మంచిది. ధనియాల నీరు ఆరోగ్యానికి చాలా మంచిది, కానీ మీరు ఏదైనా ఆరోగ్య సమస్యతో బాధపడుతుంటే, ధనియాల నీరు తాగే ముందు మీ వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# బాడీ లోషన్ వాడుతున్నారా? అయితే ఒక్కసారి వీటిని తప్పక గుర్తించుకోండి!



చర్మం పొడిబారడం చాలా మంది ఎదుర్కొనే సమస్య. ఇది ముఖ్యంగా శీతాకాలంలో, తక్కువ తేమ ఉన్న వాతావరణంలో ఎక్కువగా కనిపిస్తుంది. చర్మం తేమను కోల్పోతే, పొడిదనంతో పాటు, చర్మం అసౌకర్యం గురికావడం వంటి సమస్యలు వస్తాయి. పొడిబారిన చర్మాన్ని మృదువుగా, తేమతో నిండినట్లు ఉంచడానికి బాడీ లోషన్ ఉపయోగించడం చాలా మంచిది. ఇవి చర్మాన్ని తేమగా ఉంచడానికి , పొడిబారడాన్ని నివారించడానికి సహాయపడుతుంది. అయితే, బాడీ లోషన్ రాసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం. సరైన బాడీ లోషన్ ఎంచుకోండి: మీ చర్మ రకానికి సరిపోయే బాడీ లోషన్‌ను ఎంచుకోవడం చాలా ముఖ్యం. పొడి చర్మం కోసం, మీరు మాయిశ్చరైజింగ్ పదార్థాలు అధికంగా ఉండే బాడీ లోషన్‌ను ఎంచుకోవాలి. జిడ్డుగల చర్మం కోసం, మీరు తేలికపాటి ,జిడ్డు లేని బాడీ లోషన్‌ను ఎంచుకోవాలి. సున్నితమైన చర్మం కోసం, మీరు సువాసన లేని , చర్మంపై సున్నితంగా ఉండే బాడీ లోషన్‌ను ఎంచుకోవాలి. 47 ఏళ్ల ముసలి సీఎంను రహస్యంగా పెళ్లి చేసుకున్న నందమూరి హీరోయిన్ స్నానం చేసిన వెంటనే రాయండి : బాడీ లోషన్ రాసే ముందు మీ చర్మాన్ని శుభ్రంగా ఉంచడం ముఖ్యం. మీ చర్మాన్ని శుభ్రం చేయడానికి మీరు తేలికపాటి సబ్బును ఉపయోగించవచ్చు. అంతే కాకుండా స్నానం చేసిన వెంటనే మీ చర్మం ఇంకా తేమగా ఉన్నప్పుడు బాడీ లోషన్ రాయడం ఉత్తమం. ఇది చర్మంలో తేమను నిలుపుకోవడానికి సహాయపడుతుంది. బాడీ లోషన్‌ను మసాజ్ చేయండి: బాడీ లోషన్‌ను మీ చర్మానికి మసాజ్ చేయడం వల్ల అది చర్మంలోకి బాగా గ్రహించబడుతుంది. ముఖ్యంగా మోచేతులు , మోకాళ్ళు సాధారణంగా పొడిగా ఉంటాయి. ఈ ప్రాంతాలపై ఎక్కువ శ్రద్ధ వహించడం మరియు ఎక్కువ బాడీ లోషన్ రాయడం ముఖ్యం. రాత్రిపూట బాడీ లోషన్ రాయడం వల్ల మీ చర్మం రోజంతా తేమగా ఉంటుంది. సన్‌స్క్రీన్ లోషన్: గోరువెచ్చని నీటితో స్నానం చేయండి. వేడి నీరు మీ చర్మం నుండి సహజ నూనెలను తొలగిస్తుంది. దానిని పొడిగా చేస్తుంది. మీ చర్మాన్ని తేమగా ఉంచడానికి పుష్కలంగా నీరు త్రాగండి. పొడిబారిన చర్మానికి కారణమయ్యే కఠినమైన సబ్బులు, ఉత్పత్తులను ఉపయోగించడం మానుకోండి. మీ చర్మాన్ని సూర్యుని నుండి రక్షించండి. పొడిబారిన చర్మం సూర్యకాంతికి త్వరగా రేడియేషన్‌ను గ్రహిస్తుంది. కాబట్టి, సన్‌స్క్రీన్ అప్లై చేయడం చాలా ముఖ్యం.

# వాముతో ఫుల్ ఆరోగ్యం... వారెవ్వా అనిపించే హెల్త్ బెనిఫిట్స్!

మన ఆరోగ్య రక్షణ కోసం మన ఇంట్లోనే మనకు ఉపయోగపడే ఎన్నో రకాల పదార్థాలు ఉన్నాయి. అయితే వాటి అన్నిటి గురించి మనం తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. అటువంటి వాటిలో వాము చాలా ముఖ్యమైనది. వాములో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు, యాంటీ మైక్రో బయల్ లక్షణాలు ఉంటాయి. వాముతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అవి ఏమిటో ప్రస్తుతం మనం తెలుసుకుందాం. వాముతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు వాము జీర్ణక్రియకు ఎంతో మంచిది. అజీర్ణం సమస్యతో బాధపడే వారికి, గ్యాస్ట్రిక్ సమస్యలతో బాధపడే వారికి, వాము ఎంతో బాగా ఉపయోగపడుతుంది. వాములోని థాయ్మోల్ అనే సమ్మేళనం అజీర్ణం, ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గించి జీర్ణ క్రియకు మనకి ఎంతో బాగా దోహదం చేస్తుంది. వాము రక్తపోటును తగ్గిస్తుంది. అధిక రక్తపోటు సమస్యతో బాధపడేవారు వామును ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల అధిక రక్తపోటు స్థాయిలను తగ్గించడంలో దోహదం చేస్తుంది. శివరాత్రి నుండి లక్ష్మీదేవికి ఇష్టమైన ఈ రాశుల పంట పండుతుంది! హైబీపీతో పాటు ఈ అనారోగ్య సమస్యలకు వాముతో చెక్ అధిక రక్తపోటు సమస్యతో బాధపడే వారికి, స్ట్రోక్ మరియు గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతుంది. వామును తీసుకుంటే అది రక్తప్రసరణ మెరుగుపరిచి హైబీపీని తగ్గిస్తుంది. వామును ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. ట్రై గ్లిజరైడ్స్, ఎల్డిఎల్ కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో వాము చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. జలుబు. దగ్గు వంటి సమస్యలతో బాధపడుతున్న వారు వామును తీసుకుంటే చాలా ఫలితం ఉంటుంది. ఇన్ఫెక్షన్లు, బ్యాక్టీరియాలను రాకుండా చేసే వాము వాము దగ్గు, జలుబు వంటి, శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. వామ్ వాటర్ తాగడం వల్ల మనకు సహజంగా వచ్చే ఇన్ఫెక్షన్లు, వైరస్ ల నుంచి ఉపశమనం కలుగుతుంది. వాము బ్యాక్టీరియాలతోనే ఇన్ఫెక్షన్లతోనూ పోరాటం చేస్తుంది. వాములో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు, ఈకొలి, సాల్మొనెల్లా వంటి హానికరమైన సూక్ష్మజీవులను ఎదుర్కోవడంలో వాము ఎంతగానో దోహదం చేస్తుంది. అర్హులకు అందడం లేదా జాప్యం ఎక్కడ జరుగుతోంది 5 పళ్ళ సమస్యలు, ఆర్థరైటిస్ వంటి వాటికి వాముతో రిలీఫ్ వామును ఉపయోగించడం వల్ల పంటి నొప్పి నుంచి ఉపశమనం కలుగుతుంది. చిగుళ్ల ఇన్ఫెక్షన్ నుండి, నోటి ఇన్ఫెక్షన్లను కూడా వాము సమర్థవంతంగా తగ్గిస్తుంది. వాము తీసుకుంటే ఆర్థరైటిస్ నుండి ఉపశమనం కలుగుతుంది . కీళ్లల్లో వాపు వల్ల వచ్చే ఆర్థరైటిస్ సమస్య నుండి వాము కాపాడుతుంది. వాము వాపు తగ్గించడంలోనూ ఆర్థరైటిస్ తో సంబంధం ఉన్న నొప్పిని తగ్గించడంలోనూ ఎంతో బాగా ఉపయోగపడుతుంది.



# నల్ల మిరియాలతో బరువుకు చెక్.. నమ్మలేని ఆరోగ్య ప్రయోజనాలు!



మనం ఆరోగ్యంగా ఉండడానికి దోహదం చేసే వాటిలో మనం ఇంట్లో నిత్యం వినియోగించే మసాలా దినుసులు ఎంతో బాగా పనిచేస్తాయి. వాటిల్లో నల్ల మిరియాలకు ఉన్న స్థానం అంతా ఇంతా కాదు. నల్లమిరియాలలో అద్భుతమైన పోషకాలు ఉంటాయి. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తాయి. నల్ల మిరియాలను ప్రతిరోజు మన డైట్ లో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. మరి వాటిని గురించి ప్రస్తుతంతెలుసుకుందాం. నల్ల మిరియాలలో ఫుల్ పోషకాలు నల్ల మిరియాలలో విటమిన్ ఏ, విటమిన్ సి, విటమిన్ బి తో పాటు సెలీనియం ఉంటుంది. నల్ల మిరియాల లో పెప్పరిన్ అనే ఖనిజాలు ఉంటాయి. ఈ పెప్పరీన్ మన శరీరం మెటబాలిజం రేటును పెంచుతుంది. శరీరంలో చెడు కొవ్వు పేరుకుపోకుండా కాపాడుతుంది. బరువు తగ్గాలని భావించే వారికి నల్ల మిరియాలు బరువు తగ్గడానికి ఎంతో బాగా ఉపయోగపడుతుందిఎంతమంది ప్రియుడులను మారుస్తావ్ తల్లి..! టీమిండియా క్రికెటర్ మాజీ భార్య సంచలనం నల్ల మిరియాలతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు నల్లమిరియాలను ఆహారంలో భాగంగా చేర్చుకోవడం వల్ల మన జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది. నల్ల మిరియాలు తినడం వల్ల కడుపులో అజీర్తి, గ్యాస్, జీర్ణ సమస్యలు తగ్గుతాయి. ఇక నల్ల మిరియాలలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది ఆక్సిడేటివ్ స్ట్రెస్ రాకుండా కాపాడుతుంది. ఫ్రీ రాడికల్ డామేజ్ కాకుండా నివారిస్తుంది. నల్లమిరియాలు గుండె జబ్బులు రాకుండా కాపాడతాయి. కాన్సర్ రాకుండా నిరోధిస్తాయి. సీజనల్ వ్యాధులు, ఆస్తమా నుండి కాపాడే నల్ల మిరియాలు నల్ల మిరియాలలో ఉండే పోషకాలు మన శరీరానికి కావలసిన పోషకాలను అందిస్తాయి. నల్ల మిరియాల లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు మన ఇమ్యూనిటీ వ్యవస్థను బలపరుస్తాయి. నల్లమిరియాలను డైట్ లో భాగంగా చేర్చుకోవడం వల్ల సీజనల్ వ్యాధులు రాకుండా ఉంటాయి.ఆస్తమా, బ్రోన్కైటీస్ వ్యాధులు ఉన్నవాళ్లు నల్లమిరియాలను తమ డైట్లో భాగంగా చేసుకుంటే మంచిది. వృద్ధాప్యం త్వరగా రాకుండా నల్ల మిరియాలతో చెక్ నల్ల మిరియాలు మన చర్మ ఆరోగ్యాన్ని కూడా కాపాడతాయి. వృద్ధాప్య ఛాయలు త్వరగా రాకుండా చేస్తాయి. నల్ల మిరియాలను ప్రతిరోజు క్రమం తప్పకుండా తీసుకుంటే చర్మం యవ్వనంగా ఉంటుంది. ఇన్ని ప్రయోజనాలు ఉన్న నల్లమిరియాలను ప్రతిరోజు క్రమం తప్పకుండా తీసుకొని అన్ని రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందండి.

# రాత్రిపూట మటన్ తింటున్నారా? ఈ విషయాలు తెలుసుకోండి!!


చాలామంది మాంసాహార ప్రియులు మటన్ ఎక్కువగా తినడానికి ఇష్టపడతారు. అయితే మటన్ లో ఉండే పోషకాలు మన శరీరానికి ఆరోగ్యాన్ని ఇస్తాయి అనే విషయం అయినప్పటికీ ఎక్కువగా మటన్ తినడం మాత్రం మంచిది కాదు. ఇక మటన్ తినడానికి కూడా నిర్దిష్టమైన సమయం ఉంటుంది. నైట్ మటన్ తింటున్నారా ? రాత్రిపూట మటన్ తింటే కొన్ని రకాల సమస్యలు వచ్చే అవకాశం ఉంది. రాత్రిపూట మటన్ తినడం మంచిదా కాదా? ఒకవేళ తింటే వచ్చే సమస్యలేమిటి? అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. రాత్రిపూట మటన్ తినడం అది కూడా చాలా లేట్ నైట్ లో మటన్ తినడం మంచిది కాదు. మటన్ జీర్ణం కావడానికి చాలా సమయం తీసుకుంటుంది. 47 ఏళ్ల ముసలి సీఎంను రహస్యంగా పెళ్లి చేసుకున్న నందమూరి హీరోయిన్ రాత్రి మటన్ తింటే ఈ ఇబ్బందులు రాత్రి పూట మన జీర్ణ వ్యవస్థ నెమ్మదిగా పనిచేస్తుంది. కాబట్టి మటన్ తింటే అది త్వరగా జీర్ణం కాక కడుపులో అసౌకర్యంగా ఉంటుంది. కడుపు ఉబ్బరంగాను, మలబద్ధకం వంటి సమస్యలు రాత్రిపూట మటన్ తింటే వస్తాయి. మటన్ జీర్ణం కావడానికి ఎక్కువ శక్తి అవసరం అవుతుంది. మటన్ జీర్ణం కాకపోవడం వల్ల మన నిద్రకు కూడా అంతరాయం ఏర్పడుతుంది. మటన్ తో గుండె జబ్బుల ప్రమాదం ప్రశాంతంగా నిద్ర పోకపోతే దాని ప్రభావం మరుసటి రోజు మన శరీరం పైన కచ్చితంగా ఉంటుంది. ఇక మటన్ లో కొవ్వు ఎక్కువగా ఉంటుంది. రాత్రిపూట మనం శారీరక శ్రమ చేయము కాబట్టి ఈ కొవ్వు మన శరీరంలో పేరుకుపోయి బరువు పెరగడానికి దోహదం చేస్తుంది. ఇది మనకు గుండెజబ్బుల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. అర్హులకు అందడం లేదా జాప్యం ఎక్కడ జరుగుతోంది5 రాత్రి మటన్ తింటే చాలా అనారోగ్యసమస్యలు మటన్ లో సోడియం ఎక్కువగా ఉంటుంది. ఇది మన రక్తపోటును పెంచటానికి కారణం అవుతుంది. ఇక మటన్ ఎక్కువగా తినడం వల్ల డయాబెటిస్ బాధితులుగా మారే ప్రమాదం కూడా ఉంటుంది. కొన్ని అధ్యయనాలు ప్రకారం మటన్ ఎక్కువగా తినే వారిలో కొన్ని రకాల క్యాన్సర్లు కూడా వచ్చే ప్రమాదం ఉంది. మటన్ ఎక్కువగా తినే వారిలో కీళ్ల నొప్పులు, గౌట్ వంటి అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది. "వీర్యంతో సౌందర్యం... సెలబ్రిటీల బ్యూటీ రహస్యం! " మటన్ తినే విషయంలో జాగ్రత్త ముఖ్యంగా రాత్రిపూట మటన్ తినడం అంత మంచిది కాదు. ఒకవేళ మటన్ తినాలి అనుకున్నా చాలా మితంగా నిర్దిష్ట సమయంలోనే తినాల్సిన అవసరం ఉంది. ఇక మటన్ ప్రియులు ఈ విషయాన్ని గుర్తుంచుకొని మటన్ తినే విషయంలో తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి.









# హీరోయిన్ లిప్స్ సర్జరీ.. నిజం ఎంత?



బాలీవుడ్, టాలీవుడ్ హీరోయిన్స్‌లో ఎంతో మంది అందం కోసం చిన్న చిన్న సర్జరీ చేయించుకున్నారు. హీరోయిన్స్ మాత్రమే కాకుండా హీరోల్లోనూ కొందరు సర్జరీలు చేయించుకున్న వారు ఉన్నారు. కొందరు పెద్ద పెద్ద సర్జరీలు సైతం చేయించుకున్న వారు ఉన్నారు. కొందరు సర్జరీలు వికటించడంతో సినిమాలకు దూరం అయిన వారు ఉన్నారు. ఇప్పుడు ఈ సర్జరీల విషయం ఏందుకు వచ్చిందంటే స్టార్ హీరోయిన్ త్రిష లిప్స్ సర్జరీకి సిద్ధం అయ్యిందనే వార్త తమిళ్ మీడియాలో ప్రముఖంగా వినిపిస్తోంది. కెరీర్ ఆరంభం నుంచి త్రిష లిప్స్ విషయంలో కొందరు ట్రోల్స్ చేస్తూ వస్తున్నారు. చాలా సార్లు ఆమె లిప్స్ గురించి దారుణమైన బూతులు తిట్టిన వారు ఉన్నారు. అనిల్ రావిపూడి సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన దాదాపు 20 ఏళ్ల తర్వాత త్రిష ఇప్పుడు లిప్స్ సర్జరీకి వెళ్లడంపై ఆలోచన చేస్తుందట. ఇప్పటికీ చాలా బిజీగా సినిమాలు చేస్తున్న త్రిష ఉన్నట్టుండి ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక కారణం ఏమై ఉంటుందా అంటూ ఆమె ఫ్యాన్స్‌తో పాటు ఇండస్ట్రీ వర్గాల వారు మాట్లాడుకుంటున్నారు. ఇన్నాళ్లు అయినా లిప్స్ గురించి విమర్శలు ఆగడం లేదు, అందుకే త్రిష ఈ నిర్ణయాన్ని తీసుకుందని, కేవలం 20 నుంచి 30 రోజుల్లో సర్జరీ జరగడంతో పాటు, నార్మల్‌గా షూటింగ్‌కు హాజరు అయ్యే విధంగా త్రిష చిన్న సర్జరీకి సిద్ధం అవుతోందని తమిళ్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఇప్పటి వరకు ఆమె నుంచి కానీ, ఆమె సన్నిహితుల నుంచి కానీ ఈ విషయమై ఎలాంటి క్లారిటీ రాలేదు. కానీ త్రిష ఇప్పుడు ఉన్నట్టు ఉంటేనే బాగుంటుందని, ఆమె అందం పెంచుకోవడం కోసం లిప్స్ షేప్ కోసం సర్జరీకి వెళ్తే అభిమానులకు ఆమె నిరాశ కలిగించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయనే అభిప్రాయం ను కొందరు వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సమయంలో త్రిష సర్జరీ చేయించుకోవడం ద్వారా లేని పోని అనారోగ్య సమస్యలు సైతం వస్తాయేమో అని అభిమానులు ఆందోళన చెందుతున్నారు. త్రిష సర్జరీ గురించి వస్తున్న వార్తలు పుకార్లే కావాలని, నిజం కాకూడదని అభిమానులు బలంగా కోరుకుంటున్నారు. మేనల్లుడితో ధనుష్ లవ్ గేమ్ త్రిష ప్రస్తుతం టాలీవుడ్‌లో మెగాస్టార్ చిరంజీవికి జోడీగా విశ్వంభర సినిమాలో నటిస్తోంది. ఈ సమ్మర్‌లోనే చిరంజీవితో కలిసి త్రిష విశ్వంభర సినిమాతో రానుంది. మరో వైపు తమిళ్‌లోనూ సూపర్ స్టార్ సినిమాలో నటిస్తోంది. త్వరలోనే అక్కడ కూడా ఈ అమ్మడి సినిమా విడుదల కాబోతుంది. దాదాపు మూడు నాలుగు సినిమాలతో ఈ ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న త్రిష వచ్చే ఏడాదిలో మరిన్ని సినిమాల్లో నటించే అవకాశాలు ఉన్నాయి. లిప్ సర్జరీ తర్వాత త్రిష ఎలా ఉంటుందా అని కొందరు ఇప్పటి నుంచే సోషల్ మీడియా ద్వారా ఊహా చిత్రాలు పంచుకుంటున్నారు. కానీ ఇప్పటివరకు త్రిష టీం నుంచి ఈ విషయమై క్లారిటీ రాలేదు.

# హీరోయిన్‌కి ప్రియుడు కావలెనట..!

పదేళ్ల క్రితం రన్ రాజా రన్ సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ సీరత్ కపూర్. బాలీవుడ్‌కి చెందిన ఈ అమ్మడు టాలీవుడ్‌లో మొదట్లో వరుసగా సినిమాల్లో నటించింది. కపూర్ బ్యూటీ అనే ట్యాగ్‌తో టాలీవుడ్‌లో మంచి ఆఫర్లు దక్కించుకుంది. కానీ ఆమె నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద పెద్దగా విజయాన్ని సొంతం చేసుకోలేక పోవడంతో ఆఫర్లు తగ్గుతూ వచ్చాయి. సోషల్ మీడియాలో అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా రెగ్యులర్‌గా వార్తల్లో నిలిచే సీరత్ కపూర్ అడపా దడపా సినిమాల్లో ఆఫర్లు దక్కించుకుంటూనే ఉంది. తాజాగా ఈ అమ్మడు హైదరాబాద్‌లో సందడి చేసింది. కరోనా సమయంలో నేరుగా ఓటీటీలో వచ్చిన 'కృష్ణ అండ్ హీజ్ లీల' సినిమాను థియేట్రికల్ రిలీజ్‌కి ప్లాన్ చేశారు. త్వరలో 'ఇట్స్ కాంప్లికేటెడ్' అనే టైటిల్‌తో థియేటర్‌ల ద్వారా రాబోతున్న సినిమా ప్రమోషన్ కోసం సీరత్ కపూర్ మీడియా ముందుకు వచ్చింది. సిద్దు జొన్నలగడ్డకు జోడీగా సీరత్ కపూర్ ఆ సినిమాలో నటించిన విషయం తెల్సిందే. సినిమాను థియేటర్‌లో చూడటం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నామని సీరత్ కపూర్ చెప్పుకొచ్చింది. అదే సమయంలో మీడియా వారు.. ఈ వాలెంటైన్స్ డే ప్లాన్ ఏంటి అని ప్రశ్నించిన సమయంలో సరదా సమాధానం చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచింది. అనిల్ రావిపూడి వాలంటైన్స్ డే ప్లాన్స్ ఏం లేవని, ప్రస్తుతం తాను సింగిల్‌గా ఉన్నాను. మింగిల్ కావడానికి ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పుకొచ్చింది. వాలంటైన్స్ డే రోజు ఎవరైనా రోజా ఫ్లవర్ ఇస్తే తీసుకోవడానికి రెడీ అన్నట్లు చెప్పుకొచ్చింది. సింగిల్‌గా ఉన్న సీరత్ కపూర్ వచ్చే వాలంటైన్స్ డే వరకు అయినా మింగిల్ కావాలని కోరుకుంటున్నాం అంటూ సోషల్ మీడియా ద్వారా చాలా మంది ఆమె అభిమానులతో పాటు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. హీరోయిన్స్ లో ఎక్కువ శాతం



మంది సింగిల్‌గా ఉండరు. రహస్య ప్రేమాయణం సాగిస్తూ ఉంటారు. కానీ సీరత్ కపూర్ మాత్రం సింగిల్ అని క్లీయర్‌గా చెప్పేసింది. సినిమా ఇండస్ట్రీలో మొదట అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా కెరీర్‌ను ప్రారంభించింది. నటిగా, మోడల్‌గా, డాన్సర్‌గా ఎన్నో రకాలుగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న సీరత్ కపూర్ బాంద్రాలోని నేషనల్ కాలేజీలో ప్రీ యూనివర్శిటీ కోర్సును పూర్తి చేసింది. మాస్ కమ్యూనికేషన్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ చేయాలని అనుకుంది. కానీ నటనలో బిజీ కావడంతో డిగ్రీని మధ్యలోనే వదిలేసింది. ఎప్పటికైనా తన డిగ్రీని పూర్తి చేయాలని కోరుకుంటున్నాను అంటూ గతంలో ఒక ఇంటర్వ్యూలో సీరత్ కపూర్ చెప్పుకొచ్చింది. 16 ఏళ్ల వయసులో బాలీవుడ్ కొరియోగ్రాఫర్ ఆష్లే లోబో, ది డాన్స్ వర్క్స్ వద్ద డాన్సర్‌గా జాయిన్ అయ్యింది. కపూర్ డాన్స్ అకాడమిలోనూ ట్రైనర్‌గా సీరత్ కపూర్ కొన్నాళ్లు చేసింది. రాక్ స్టార్ సినిమాకు అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా చేయడంతో సీతర్ కపూర్ దశ తిరిగింది.


# రైజ్..రూల్ తర్వాత 'పుష్ప-3' ర్యాంపేజ్!

'పుష్ప' ఫ్రాంచైజీతో అల్లు అర్జున్ -సుకుమార్ పాన్ ఇండియాలో ఓ బ్రాండ్ గా మారిన సంగతి తెలిసిందే. 'పుష్ప' ది రైజ్... 'పుష్ప ది రూల్' అటూ ఇద్దరు బాక్సాఫీస్ వద్ద సృష్టించిన సంచలనాలు అన్నీ ఇన్నీకావు. రెండు భాగాలు కలిపి బాక్సాఫీస్ వద్ద 2200 కోట్లకు పైగా వసూళ్లను సాధించాయి. రెండవ భాగంతో ఏకంగా 'బాహుబలి' రికార్డులే చెరిగిపోయాయి. దీంతో 'పుష్ప3' కూడా ఉంటుందని ప్రకటించారు. రెండు భాగాల నుంచి కొన్ని లీడ్స్ కూడా ఇచ్చారు. అయితే మూడవ భాగం ఎప్పుడు ఉంటుంది? ఎప్పుడు పట్టాలెక్కుతుంది? ఎప్పుడు రిలీజ్ అవుతుంది? అసలు ఉందా? లేదా? అన్నది కూడా ఇప్పుడే చెప్పలేం. ఈ విషయం ఇటీవల పుష్ప ఈవెంట్లో బన్నీ మాటల్ని బట్టి క్లారిటీ వచ్చేసింది. 'పుష్ప3' ప్రకటించాం. కానీ అది ఎప్పుడు ? ఆ భాగం కథ ఏంటి? అన్నది నాకు తెలియదు...ఎదురుగా ఉన్న సుకుమార్ కి తెలియదంటూ ఓపెన్ అయ్యాడు బన్నీ. దీన్ని బట్టి పార్ట్ 3 ఇప్పట్లో సాధ్యమయ్యేది కాదు 'పుష్ప3' మొదలు పెట్టాలంటే? రెండు భాగాల్నిమించి బలమైన కథ కావాలి. అంది పాన్ ఇండియాని దాటి పాన్ వరల్డ్ నే షేక్ చేసే కంటెంట్ అయి ఉండాలి. ఎర్ర చందనం స్మగ్లింగ్ బిజినెస్ అన్నది విదేశాల్లో ఎలా జరుగు తుందో చూపించాలి. కొత్తగా ఇండియా మార్కెట్ చుట్టూనో .తిరుపతి అడవుల చుట్టూనో చూపిస్తే సరిపోదు. పూర్తి కొత్త కథ, నేపథ్యం కావాలి. అప్పుడే ప్రేక్షకుడికి కొత్త ఫీల్ కలుగుతుంది. కానీ అది ఇప్పట్లో జరిగేది కాదు. ప్రస్తుతం ఎవరి ప్రాజెక్ట్ లతో వారు బిజీగా ఉన్నారు. బన్నీ హీరోగా త్రివిక్రమ్ తో ఓ పాన్ ఇండియా సినిమా తీస్తున్నా డు.అలాగే సుకుమార్..రామ్ చరణ్ తో తెరకెక్కించాల్సిన సినిమాల్లో పనుల్లో తలమునకలై ఉన్నారు. బన్నీ-సుకుమార్ ముందుగా ఈ రెండు సినిమాలు పూర్తి చేసి రిలీజ్ చేయాలి. అందుకు రెండేళ్లు అయినా సమయం పడుతుంది. ఆ తర్వాత కొత్త ప్రాజెక్ట్ గురించి ఆలోచించగలిగేది.





# అడవిలో అనుష్క పోరాటాలు అదిరిపోయేలా!



స్వీటీ అనుష్క ప్రధాన పాత్రలో క్రిష్ వాస్తవ సంఘటనలు ఆధారంగా 'ఘాటీ' చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఆంధ్రా-ఒడిశా బోర్డర్లో జరిగిన ఓయధార్ధ సంఘటనాదారంగా తెరకెక్కిస్తున్నారు. ఇందులో అనుష్క బాధితురాలి నుంచి నేరస్తురాలిగా మారిన శక్తివంతమైన పాత్రలో కనిపించనుంది. ఈ సినిమా గురించి మరో ఇంట్రెస్టింగ్ విషయం లీకైంది. ఈ కథలో గంజాయి అక్రమ రావణా నేపథ్యం కూడా హైలైట్ అవుతుందిట. ఆంధ్రా-ఒడిశా బోర్డర్ అటవీ ప్రాంతంలో చిత్రీకరించిన సన్నివేశాలు సినిమాకు హైలైట్ గా నిలుస్తాయని సమాచారం. దీనిలో భాగంగా అటవీ నేపథ్యంలో సాగే యాక్షన్ , ఛేజింగ్ సన్నివేశాలు సినిమాలో హైలైట్ గా నిలుస్తాయని అంటున్నారు. ఈ యాక్షన్ సన్నివేశాల విషయంలో స్వీటీ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నటించిందిట. రియల్ లొకేషన్స్ లో రియల్ స్టంట్స్ తో అదర గొడుతుందని సమాచారం. ఈ సన్నివేశాలకు సంబంధించి అనుష్క ప్రత్యేక ట్రైనింగ్ కూడా తీసుకుందిట. ఈ సన్నివేశాల చిత్రీకరణ కు క్రిష్ డూప్ ఫైటర్లను తీసుకుందామంటే? అనుష్క నో చెప్పిందిట. తానే స్వయంగా ఆయా సన్నివేశాల్లో నటిస్తానని చెప్పడంతో ఎలాంటి డూప్ లేకుండా వాటి చిత్రీకరణ పూర్తిచేసినట్లు తాజాగా వెలుగులోకి వచ్చింది. మరికొన్నిసన్నివేశాలు మావోయిస్టుల అడ్డా ప్రాంతమైన దంతెవాడ అటవీ ప్రాంతంలోనూ కొన్నికీలకసన్నివేశాలు చిత్రీకరించారుట. దంతెవాడ అంటే నక్సలైట్ల ప్రాబల్యం గల ప్రాంతం. అలాంటి చోట షూటింగ్ అంటే ? చిన్న విషయం కాదు. కత్తి మీద సాములాంటి వ్యవహారమే. అయినా చిత్రీకరణ విషయంలో క్రిష్ - అనుష్క ఎక్కడా రాజీ పకుండా రిస్క్ లొకేషన్లలో సైతం షూటింగ్ చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న సినిమా నిర్మాణానంతర పనుల్లో ఉంది.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**